


# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక


## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326


రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 279 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | ఆదివారం 15 ఫిబ్రవరి 2026 | వెల : 4/-


## ఛత్తీస్‌గఢ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

- నలుగురు కోబ్రా కమాండోల దుర్మరణం
- ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు కోబ్రా కమాండోల మృతి చెందారు
- ధమ్తరి జిల్లాలో ఆగి ఉన్న ట్రక్కును ఢీకొట్టిన కమాండోల కారు
- ఈ ఘటనలో మరో కమాండోకు తీవ్ర గాయాలు, పరిస్థితి విషమం



## భారత్-పాకిస్థాన్ సరిహద్దుల్లో రూ.40 కోట్ల విలువైన హెరాయిన్ జారవిడిచిన డ్రోన్

- శుక్రవారం రాత్రి అనుమానిత డ్రోన్ కదలికలను గుర్తించిన స్థానికులు
- డ్రోన్ ఏదో పదార్థాన్ని జారవిడిచినట్లు గుర్తించిన స్థానికులు
- కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న పోలీసులు



## ఈశాన్యంలో చారిత్రక ఘట్టం

- తొలి 'ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటీ'
- హైవేపై దిగిన మోదీ విమానం
- ఈశాన్య భారతంలో తొలి ఎమర్జెన్సీ ల్యాండింగ్ హైవే ప్రారంభం
- ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటీపై సీ130 జే విమానంలో దిగిన ప్రధాని
- చైనా సరిహద్దుల్లో కీలకంగా మారనున్న ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటీ






## కాంగ్రెస్ ఎల్లప్పుడూ దేశ భద్రతను ప్రమాదంలో పడేస్తుంది

- హస్తం పార్టీపై మోదీ విమర్శలు
- అసోంలో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన
- విపక్ష కాంగ్రెస్ పార్టీపై ప్రధాని ఫైర్
- కాంగ్రెస్ పాలనలో అసోం భయం గుప్పిట్లో ఉండేదని ఎద్దేవా
- 'కాంగ్రెస్ హయాంలోనే 2జీ, 3జీ టెక్నాలజీ- అలాగే 2జీ స్కామ్ కూడా'

## ది ట్రైలర్ మాత్రమే..

- అసలు సినిమా ముందుంది
- బీఆర్ఎస్ పార్టీకి కవిత హెచ్చరిక
- తాము రాజకీయ పార్టీగా మారబోతున్నట్లు తెలియగానే బీఆర్ఎస్ ట్రోలింగ్ చేసిందని ఆగ్రహం
- బీఆర్ఎస్ పార్టీ ఇప్పటికైనా తప్పులను సరిదిద్దుకోవాలని కవిత సూచన
- వడ్డేపల్లిలో ఏబీవీపీ, తెలంగాణ జాగృతి కలిసి విజయం సాధించిందన్న కవిత



హైదరాబాద్

తమ సంస్థ రాజకీయ పార్టీగా మారబోతుందని ప్రకటించగానే బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారు తమను ట్రోలింగ్ చేశారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. కానీ తమను లక్ష్యంగా చేసుకున్న వారికి ఒకటే విషయం చెబుతున్నానని, ఇది కేవలం ట్రైలర్ మాత్రమేనని, అసలు సినిమా ముందుందని హెచ్చరించారు. ఇప్పుడే తొందరపడి మాట జారవద్దని, తమపై కారుకూతలు - మిగతా3లో

## హంగ్ మున్సిపాలిటీలపై నజర్



- మంత్రులతో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ!
- మంత్రులు, కాంగ్రెస్ సీనియర్ నేతలతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ
- మంత్రులతో జూబ్లీహిల్స్ క్యాంపుకార్యాలయంలో సమావేశమైన సీఎం రేవంత్ రెడ్డి
- కార్పొరేషన్లు, మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాలపై చర్చ
- మేయర్, ఛైర్మన్ పీఠాల కైవసానికి కార్యాచరణపై నేతలకు దిశా నిర్దేశం
- సీఎం హంగ్ మున్సిపాలిటీల విషయములో వ్యూహాత్మకంగా ముందుకు వెళ్లాలి
- సాధ్యమైనన్ని మున్సిపాలిటీలలో అధికారం నిలబెట్టుకోవాలని కాంగ్రెస్ భావిస్తోంది
- స్వతంత్రుల మద్దతుతో సుమారు 20 వరకు మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేసే అవకాశాలున్నాయి

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో హంగ్ ఏర్పడిన మున్సిపాలిటీల్లో స్వతంత్ర అభ్యర్థులే కీలకంగా మారనున్నారు. మ్యాజిక్ ఫిగర్ దాటని మున్సిపాలిటీలను హస్తగతం చేసుకునేందుకు అధికార కాంగ్రెస్ పార్టీ కసరత్తు ముమ్మరం చేసింది. ఈ క్రమం లోనే జూబ్లీహిల్స్‌లోని మల్కాజిగిరి క్యాంపు కార్యాలయంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రులతో సీఎం రేవంత్‌రెడ్డి సమావేశమయ్యారు. మున్సిపాలిటీ, కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలు.. తదుపరి కార్యాచరణపై చర్చించనున్నారు. ప్రధానంగా 38 హంగ్ మున్సిపాలిటీలపై చర్చ జరగనుంది. వీటిలో ఎక్కువ స్థానాలు కాంగ్రెస్ దక్కించుకునేలా మంత్రులకు సీఎం దిశానిర్దేశం చేయనున్నారు. 20కిపైగా హంగ్ మున్సిపాలిటీలు 'హస్త'గతం అవుతాయని ఆ పార్టీ నాయకత్వం అంచనా వేస్తోంది. ఈ సమావేశానికి పలువురు సీనియర్ నేతలూ హాజరయ్యారు. తెలంగాణ మున్సిపల్, కార్పొరేషన్ల ఫలితాలు వెలువడిన నేపథ్యంలో తదుపరి కార్యచరణపై కాంగ్రెస్ పార్టీ దృష్టి సారించింది. ఈ క్రమంలోనే మంత్రులు, సీనియర్ నేతలతో జూబ్లీహిల్స్‌లోని - మిగతా3లో



## ఉగ్రదాడులకు కాంగ్రెస్ జవాబివ్వలేదు

- మోదీ ప్రభుత్వం వాళ్ల ఇంటికెళ్లి కొట్టింది: అమిత్ షా
- కాంగ్రెస్ పాలనలో ఉగ్రదాడులకు సరైన సమాధానం దొరకలేదు
- మోదీ ప్రభుత్వం హయాంలో సర్జికల్ స్ట్రైక్స్, ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదులకు గట్టి సమాధానం చెప్పారు- అమిత్ షా కీలక వ్యాఖ్యలు






## ఫార్ములా ఈ-కార్ రేస్ కేసులో కీలక పరిణామం

- ఐఏఎస్ అర్వింద్‌కుమార్ ప్రాసిక్యూషన్‌కు కేంద్రం అనుమతి
- ఫార్ములా ఈ- కార్ రేస్ కేసులో కీలక పరిణామం
- ఐఏఎస్ అధికారి అర్విందకుమార్ ప్రాసిక్యూషన్‌కు కేంద్రం అనుమతి
- కేటీఆర్ ప్రాసిక్యూషన్‌కు గతంలోనే గవర్నర్ అనుమతి
- కేటీఆర్ ప్రాసిక్యూషన్‌కు గతంలోనే గవర్నర్ అనుమతిచ్చిన విషయం తెలిసిందే.



హైదరాబాద్

ఫార్ములా ఈ-కార్ రేస్‌లో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఐఏఎస్ అధికారి అరవింద్‌కుమార్ ప్రాసిక్యూషన్‌కు అనుమతి లభించింది. ప్రాసిక్యూషన్‌కు అనుమతిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. ప్రాసిక్యూషన్ విషయంపై రాష్ట్రానికి కేంద్రం సమాచారం ఇచ్చింది. ఫార్ములా ఈ కార్ రేసుపై ఇప్పటికే విచారణ జరుపుతున్న ఏసీబీ.. మరో వైపు ఇప్పటికే కేటీఆర్ ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ అనుమతి ఇచ్చారు. ఈ కేసులో రాజకీయ, అధికారులపై ప్రాసిక్యూషన్‌కు అనుమతి రావడంతో.. ఛార్జ్‌షీట్ దాఖలు చేసేందుకు ఏసీబీ సిద్ధమైంది. ఫార్ములా ఈ-కారు రేసులో క్విడ్ ప్రోకో జరిగినట్టు ఏసీబీ నివేదిక ఇచ్చిన విషయం తెలిసిందే. రూ. 54.88 కోట్ల నిధులు దారి మళ్లింపుపై - మిగతా3లో

# రామాయంపేట మున్సిపాలిటీలో విజేతల సంబరం







**ధృవపత్రాల అందజేతతో కొత్త పాలనకు నాంది.**

**రామాయంపేట,ఫిబ్రవరి14(సూర్యరేఖ):** రామాయంపేట మున్సిపాలిటీలో ఎన్నికల హోరాహోరీ పోరు ముగిసి,ప్రజా తీర్పు వెలువడిన అనంతరం శనివారం విజేతల సంబరం ఉత్సాహంగా కొనసాగింది.మున్సిపల్ కౌన్సిలర్లుగా గెలుపొందిన అభ్యర్థులకు ఎన్నికల రిటర్నింగ్ అధికారులు అధికారిక ధ్రువపత్రాలు అందజేశారు.ఈ ధ్రువపత్రాల స్వీకరణతో కొత్త పాలనకు అధికారిక నాంది పలికినట్లైంది. మున్సిపల్ కార్యాలయం వద్ద ఉదయం నుంచే సందడి వాతావరణం నెలకొంది. గెలుపొందిన కౌన్సిలర్లు తమ అనుచరులు కుటుంబ సభ్యులతో కలిసి హర్షధ్వానాల మధ్య కార్యాలయానికి చేరుకున్నారు.ఒక్కొక్కరిగా ధ్రువపత్రాలు స్వీకరిస్తూ,ప్రజలకు చేతులు ఊపి అభివాదం చేశారు.కొందరు కౌన్సిలర్ల ముఖాల్లో గర్వం మెరిసింది. మరి కొందరిలో బాధ్యత బరువు స్పష్టంగా కనిపించింది.రిటర్నింగ్ అధికారులు చట్టపరమైన ప్రక్రియ పూర్తి చేసి ధ్రువపత్రాలు అందజేసే సమయంలో శాంతి భద్రతల కోసం ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి ఉద్రిక్తతలకు తావులేకుండా కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది.ఈ సందర్భంగా పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ. "ఇది వ్యక్తిగత గెలుపు కాదు. ప్రజల నమ్మకానికి వచ్చినముద్ర" అని పేర్కొన్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసి,అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేశారు.మౌలిక సదుపాయాలు, పారిశుద్ధ్యం తాగునీరు రహదారుల అభివృద్ధి అంశాలను మొదటి ప్రాధాన్యంగా తీసుకుంటామని తెలిపారు.ప్రజా తీర్పుతో పదవిలోకి వచ్చిన కొత్త కౌన్సిలర్లపై ఇప్పుడు బాధ్యతల పర్వతమే. వాగ్దానాలు కార్యరూపం దాల్చే దిశగా అడుగులు వేస్తారా? లేక మాటలకే పరిమితమవుతారా? అన్నది రానున్న రోజులు తేల్చనున్నాయి.అయితే ఒక విషయం స్పష్టం-ధ్రువపత్రాల అందజేతతో రామాయంపేటలో రాజకీయ పోరు ముగిసింది. పాలన ప్రారంభమైంది.

# కాంగ్రెస్ ఎల్లప్పుడూ దేశ భద్రతను ప్రమాదంలో పడేస్తుంది

కాంగ్రెస్ ఎల్లప్పుడూ దేశ భద్రతను ప్రమాదంలో పడేస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. దేశాన్ని ముక్కలు చేయాలని కలలు కనేవారిని, ఈశాన్య ప్రాంతాన్ని భారత్ నుంచి వేరు చేయాలని నినాదాలు చేసేవారిని హస్తం పార్టీ సమర్థిస్తుందని విమర్శించారు. దేశాన్ని విభజించాలనుకునేవారే కాంగ్రెస్ ఆరాధకులుగా మారుతారని అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో ముస్లిం లీగ్ దేశాన్ని విభజించిందని, ఇప్పుడు నేటి కాంగ్రెస్ 'ముస్లిం లీగ్ మావోయిస్టు కాంగ్రెస్'గా మారిందని దుయ్యబట్టారు. అందుకే కాంగ్రెస్ పట్ల అసోం ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అసోంలోని గువాహటిలో జరిగిన ర్యాలీలో ఈ మేరకు మోదీ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అసోం ఆకలితో అలమటించిందని ప్రధాని మోదీ ఆరోపించారు. అలాగే భయం గుప్పిట్లో ఉందన్నారు. అభివృద్ధి కోసం నిధులు ఇవ్వకుండా తప్పించుకునే హస్తం పార్టీ అసోంను అభివృద్ధి చేయగలదా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో కేంద్రం నుంచి అసోం పన్ను వాటాగా రూ.10,000 కోట్లు మాత్రమే అందుకునేదన్నారు. ఇప్పుడు బీజేపీ సర్కార్ హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కన్నా 5 రెట్లు ఎక్కువను పన్ను వాటాగా అందుకుంటోందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ విస్మరించిన ఈశాన్య ప్రాంతాలకు తాము భక్తితో సేవ చేస్తున్నామని పేర్కొన్నారు.

అసోం వృద్ధి ప్రయాణం చాయ్ నుంచి చిప్స్ వరకు : మోదీ

"కాంగ్రెస్ అసంతృప్తికి అతిపెద్ద కారణం ఓటు బ్యాంకు రాజకీయాలే. హస్తం పార్టీ ఎప్పుడూ అసోంను ఎన్నికల కోణంలోనే చూసింది. ఆ పార్టీ హయాంలో కేంద్ర ప్రభుత్వ పథకాలు అసోంకు చేరడానికి సంవత్సరాల కాలం పట్టింది. కానీ బీజేపీ ఎల్లప్పుడూ అసోం, ఈశాన్య ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూనే ఉంది. కొంతకాలం క్రితం దేశంలో మొట్టమొదటి స్లీపర్ వందే భారత్ రైలు అసోం నుంచే ప్రారంభమైంది. సెమీకండక్టర్ రంగంలో అసోం వృద్ధి ఇంజిన్‌గా మారుతోంది. ఇక్కడ తయారయ్యే చిప్‌ల గురించి అసోం టీ లాగా ప్రపంచవ్యాప్తంగా చర్చించుకునే రోజు ఎంతో దూరంలో లేదు. ఆ రాష్ట్ర వృద్ధి ప్రయాణాన్ని చాయ్ నుంచి చిప్స్ వరకు చూడవచ్చు."



**'కాంగ్రెస్ హయాంలోనే 2జీ, 3జీ టెక్నాలజీ- అలాగే 2జీ స్కామ్ కూడా'**

కాంగ్రెస్ హయాంలో 3జీ, 4జీ టెక్నాలజీ వచ్చిందని, అలాగే 2+ స్కామ్ కూడా వచ్చిందని మోదీ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ దశాబ్దాల పాలనలో ఎయిమ్స్‌ల గురించి పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ పాలనలో అసోంలో హింస, వేర్పాటువాదం ఉండేదన్నారు. అయితే ప్రస్తుతం అధికారంలో ఉన్న బీజేపీ నేతృత్వంలో ఎన్‌డీఏ సర్కార్ శాంతి, శ్రేయస్సు, వేగవంతమైన అభివృద్ధి అనే సంకల్పంతో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ఒకప్పుడు బాంబు పేలుళ్లతో దద్దరిల్లిన అసోంలో ఇప్పుడు శాంతి నెలకొందన్నారు.

"అలాగే అధికారంలో లేకపోవడం వల్ల కాంగ్రెస్ మరింత విషపూరితంగా మారింది. కింది స్థాయి నుంచి అగ్ర నాయకుల వరకు అందరూ విషం చిమ్ముతున్నారు. అసోంను మళ్లీ అశాంతి, గందరగోళంలోకి నెట్టాలని హస్తం పార్టీ ప్రయత్నిస్తోంది. రాష్ట్రాన్ని చొరబాటుదారులకు అప్పగించాలని కోరుకుంటోంది. కాంగ్రెస్ నాయకులందరూ చొరబాటుదారులను కాపాడటానికి ప్రయత్నిస్తున్నారు. అసోం నిజమైన గుర్తింపును తుడిచిపెట్టాలని కోరుకుంటున్నారు. "

**ఈశాన్య ప్రాంతాన్ని అష్టలక్ష్మిగా పరిగణిస్తున్నాం!**

కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఈశాన్య ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేసిందని మోదీ మండిపడ్డారు. బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం ఈ ప్రాంతాన్ని అష్టలక్ష్మిగా పరిగణిస్తుందని అన్నారు. అసోంలో మౌలిక సదుపాయాల పెంపుదలకు తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. కాంగ్రెస్ భారత్‌ను ఒక దేశంగా పరిగణించడానికి కూడా నిరాకరిస్తుందని, భారతమాత పట్ల కనీస గౌరవం కూడా చూపదని ఆరోపించారు. బీజేపీ కార్యకర్తగా ఉండటం తన జీవితంలోని గొప్ప గౌరవం అన్నారు.

రాబోయే ఐదేళ్లు అసోంకు కీలకం : ప్రధాని మోదీ

"2014 నాటికి దేశంలో కేవలం 6 ఎయిమ్స్‌లు మాత్రమే ఉన్నాయి. ఆ ఏడాదే దేశానికి సేవ చేసే అవకాశాన్ని ప్రజలు నాకు ఇచ్చారు. ఆ తర్వాత కాలంలో ఎయిమ్స్‌ల సంఖ్య భారీగా పెరిగింది. బీజేపీ సర్కార్ గువాహటిలో ఎయిమ్స్‌ను ఏర్పాటు చేసింది. నిన్ననే 'పీఎం-రాహత్' పథకానికి ఆమోదం తెలిపాం. దేశంలోని ఏ ప్రాంతంలోనైనా, ఎవరైనా ప్రమాదంలో గాయపడితే కేంద్ర ప్రభుత్వం రూ.1.5 లక్షల వరకు ఉచిత చికిత్సను అందిస్తుంది. గత 11 ఏళ్లలో వివిధ అభివృద్ధి ప్రాజెక్టుల కోసం అసోంకు కేంద్ర ప్రభుత్వం రూ.5.5 లక్షల కోట్లకు పైగా నిధులను కేటాయించింది. ఈశాన్య ప్రాంతాల కనెక్టివిటీని మరింత బలోపేతం చేయడంపై దృష్టి పెట్టాం. కనెక్టివిటీ పెరిగే కొద్దీ ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయి. ఇటీవల గువాహటిలో పరీక్ష పే చర్చ కార్యక్రమం జరిగింది. బ్రహ్మపుత్ర నదిపై క్రూయిజ్‌లో విద్యార్థులతో నేను చర్చించాను. రాబోయే ఐదేళ్లు అసోంకు చాలా కీలకం." అని మోదీ పేర్కొన్నారు.

అసోం అభివృద్ధిలో, ప్రజల జీవితాల్లో బ్రహ్మపుత్ర నదిది ప్రముఖ పాత్ర అని మోదీ పేర్కొన్నారు. కానీ కాంగ్రెస్ 70 ఏళ్ల పాలనలో బ్రహ్మపుత్ర నదిని దాటడం ఎల్లప్పుడూ పెద్ద సవాలుగా ఉండదేదని ఆరోపించారు. దాదాపు 7 దశాబ్దాల పాలనలో ఆ పార్టీ బ్రహ్మపుత్ర నదిపై కేవలం 3 వంతెనలను మాత్రమే నిర్మించాయన్నారు. గత 10-11 ఏళ్లలో బీజేపీ సర్కార్ బ్రహ్మపుత్ర నదిపై ఐదు పెద్ద వంతెనలను పూర్తి చేసిందని తెలిపారు. కాంగ్రెస్ అసోంకు సమస్యలను మాత్రమే ఇచ్చిందని, బీజేపీ మాత్రం వాటికి పరిష్కారాలను చూపిందన్నారు.

# అమెరికా ఒప్పందంపై ప్రధాని, మంత్రులు భ్రమలు కల్పిస్తున్నారు

అమెరికాతో మోదీ సర్కార్ చేసుకున్న ఒప్పందం కారణంగా దేశంలో వస్త్ర పరిశ్రమ, పత్తి రైతులు తీవ్రంగా నష్టపోతారని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోసారి ఆరోపించారు. ప్రధాని, ఆయన కేబినెట్ మంత్రులు ప్రజల్లో భ్రమలు కల్పిస్తున్నారని ఆయన ఎక్స్‌లో దుయ్యబట్టారు. అమెరికా నుంచి పత్తిని దిగుమతి చేసుకుంటేనే, భారత వస్త్ర పరిశ్రమకు సుంకాల మినహాయింపు ఉంటుందనే విషయాన్ని ఎందుకు దాచారని ఆయన ప్రశ్నించారు. బంగ్లాదేశ్ కూడా భారత్ నుంచి పత్తి దిగుమతులను నిలిపివేసే సంకేతాలు ఇస్తోందని, తద్వారా రైతులకు నష్టం జరుగుతుందని రాహుల్ గాంధీ ఆరోపించారు. దూరదృష్టి గల ప్రభుత్వం అయితే పత్తి రైతులు, టెక్స్‌టైల్ ఎగుమతిదారుల ప్రయోజనాలను కాపాడేలా ఒప్పందం చేసుకునేదని రాహుల్ అన్నారు.

"భారత్‌లోని టెక్స్‌టైల్ రంగం 5 కోట్ల కుటుంబాలకు ఉపాధినిస్తోంది. నరేంద్ర మోదీ అమెరికాతో చేసుకున్న ఒప్పందం భారత టెక్స్‌టైల్ రంగాన్ని అంతం చేస్తుంది. ఈ విషయం నరేంద్ర మోదీకి, మొత్తం భారతదేశానికి తెలుసు. అదే నేను పార్లమెంటులో చెప్పాను. బంగ్లాదేశ్‌కు 0% పన్ను, భారత్‌కు 18% పన్ను విధిస్తున్నారు. అందువల్ల భారత టెక్స్‌టైల్ పరిశ్రమను బంగ్లాదేశ్ టెక్స్‌టైల్ పరిశ్రమ దెబ్బతీస్తుంది. మనకు కూడా ఆ రాయితీ కావాలంటే అమెరికా నుంచి పత్తిని దిగుమతి చేసుకోవాలని కేంద్రమంత్రి ఒకరు చెప్పారు. కానీ అసలు నిజం ఏమిటంటే మన పత్తి బంగ్లాదేశ్‌కు వెళ్తుంది. మన పత్తి ద్వారానే భారత్‌లో టెక్స్‌టైల్ మిల్లులు నడుస్తున్నాయి. ఒకవేళ మనం బంగ్లాదేశ్ లాగా అమెరికా పత్తిపై ఆధారపడితే మన దేశంలో పత్తి రైతులు, వస్త్ర పరిశ్రమ నాశనమైపోతాయి. ఒకవేళ మనం అమెరికా పత్తిని దిగుమతి చేసుకోకపోతే మన టెక్స్‌టైల్ పరిశ్రమ దెబ్బతింటుంది. ఇదే అసలు నిజం. పీయూష్ గోయల్ అబద్ధాలు చెప్పవద్దు. అందుకే 'సరెండర్' అంటున్నాను. ఎందుకంటే ఈ ఒప్పందం వల్ల పత్తి రైతు నష్టపోతాడు.

**మోదీ ప్రభుత్వం పత్తి, వస్త్ర రంగాలకు నష్టం కలిగించింది!**




ఒకవేళ మోదీ ప్రభుత్వం జాతీయ ప్రయోజనాల కోసం ఆలోచించి ఉంటే పత్తి రైతులు, వస్త్ర ఎగుమతిదారుల శ్రేయస్సును రక్షించే విధంగా చర్చలు జరిపి ఉండేదని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. మోదీ, ఆయన ప్రభుత్వం కలిసి రెండు రంగాలకు తీవ్ర నష్టం కలిగించే విధంగా ఒప్పందం కుదుర్చుకున్నారని ఆరోపించారు. ఈ ఒప్పందం కారణంగా పత్తి, వస్త్ర పరిశ్రమ రంగాలపై ఆధారపడి ఉన్న కోట్లాది మంది భారతీయుల కుటుంబాలను నిరుద్యోగం, ఆర్థిక సంక్షోభం అనే గొయ్యిలోకి నెట్టివేశారని రాహుల్ గాంధీ విమర్శించారు.

**భారత్- అమెరికా స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం!**

గత వారం భారత్-అమెరికా మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరింది. అయితే, ఈ ఒప్పందంలో యూఎస్ పారిశ్రామిక వస్తువులు, విస్తృత శ్రేణి ఆహార, వ్యవసాయ ఉత్పత్తులపై సుంకాలను తొలగించడం లేదా తగ్గించడం వంటివి ఆ ఒప్పందంలో ఉన్నాయి. వీటిలో పశుగ్రాసం కోసం ఎర్ర జొన్న, చెట్ల గింజలు, తాజా ప్రాసెస్ చేసిన పండ్లు, సోయాబీన్ నూనె, వైన్, స్పిరిట్స్, అదనపు ఉత్పత్తులు ఉన్నాయి. ప్రతిగా, యునైటెడ్ స్టేట్స్ వస్త్రాలు, తోలు, పాదరక్షలు, ప్లాస్టిక్, రబ్బరు, సేంద్రీయ రసాయనాలు, గృహాలంకరణ, చేతివృత్తుల ఉత్పత్తులు వంటి ఎంపిక చేసిన భారతీయ వస్తువులపై 18 శాతం సుంకాలను వర్తింపజేయనుంది. అయితే ఒప్పందం పూర్తిగా అమల్లోకి వచ్చిన తర్వాత, జెనరిక్ ఫార్మాస్యూటికల్స్, రత్నాలు, వజ్రాలు, విమాన భాగాలు వంటి వస్తువులపై అమెరికా విధించిన సుంకాలు తొలగిపోనున్నాయి.

## శివరాత్రికి ముస్తాబ్ అవుతున్న శ్రీరాజరాజేశ్వరి ఆలయం..





**నిజాంపేట,ఫిబ్రవరి14(సూర్యరేఖ)**శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నిజాంపేట మండలం కల్వకుంట గ్రామంలోని శ్రీరాజరాజేశ్వర దేవాలయాన్ని పచ్చటి అరటి తోరణాలతో ముస్తాబు చేస్తున్నామని ఆలయ పూజారి శివకుమార్ తెలిపారు.ప్రతి సంవత్సరం శివరాత్రి పర్వదినం సందర్భంగా గ్రామంలోని గ్రామస్తులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు అవుతారన్నారు.ఆ పరమేశ్వరుని నామస్వరనతో ఉపవాస ఆపరమేశ్వరుని అనుగ్రహం పొందాలన్నారు.

## బామ్మర్దిని హత్య చేసిన బావ..

**అక్కను వదిలేసి రెండో వివాహం..**

**నిందితుల కోసం గాలిస్తున్న పోలీసులు.**



**రాజేంద్రనగర్,ఫిబ్రవరి14 (సూర్యరేఖ)** తన అక్కను వదిలేసి రెండో వివాహం చేసుకున్న సొంతబావను బావమర్ది అత్యంత కిరాతకంగా హత మార్చాడు. అత్తాపూర్ సీఐ నాగేశ్వర్ రావు తెలిపిన వివరాల ప్రకారం... సులేమాన్ నగర్‌లో నివాసం ఉండే మహమ్మద్ ఖదీర్(36) జూనియర్ అడ్వకేట్, రియల్ ఎస్టేట్ వ్యాపారిగా పనిచేస్తున్నాడు. ఎనిమిదేళ్ల క్రితం తాబస్సుమ్ ఫాతిమాతో ఖదీర్‌కు వివాహం జరిగింది.ఈ మధ్య ఫాతిమాతో విభేదాలు రావడంతో ఖదీర్ మరో మహిళ సిమ్రాన్‌ను రెండో వివాహం చేసుకున్నాడు.తన అక్కను కాదని మరో వివాహం చేసుకున్న బావపై ఫాతిమా తమ్ముడు కోపం పెంచుకున్నాడు.శనివారం మధ్యాహ్నం సులేమాన్‌నగర్‌లోని తన ఆఫీసులో ఖదీర్ ఒంటరిగా ఉండగా,ఫాతిమా తమ్ముడు అనిఫ్ బావతో మాట్లాడేందుకు నలుగురు వ్యక్తులతో కలిసి వచ్చాడు.ఇద్దరూ మాట్లాడుకుంటుండగానే అనీఫ్ అతని స్నేహితులు కట్టే,చాకుతో ఖదీర్‌పై దాడి చేశారు.కత్తితో ఖదీర్ కడుపులో పలుమార్లు పొడవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.దాడి అనంతరం నిందితులు ఘటనా స్థలం నుంచి పరారయ్యారు.స్థానికుల సమాచారం మేరకు ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు క్లూస్ టీం సహాయంతో ఆధారాలు సేకరించారు.ఘటన స్థలాన్ని రాజేంద్రనగర్ ఏసిపి శ్రీనివాస్ పరిశీలించారు. కుటుంబ కలహాల కారణంగానే హత్య జరిగి ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు.సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా వివరాలు సేకరిస్తున్నారు. నిందితులను పట్టుకునేందుకు ఎస్సై పార్వతి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియాకు తరలించి కేసు నమోదు చేసి అత్తాపూర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఈశాన్యంలో చారిత్రక ఘట్టం




ఈశాన్య రాష్ట్రం అసోం చారిత్రక ఘట్టానికి సాక్షిగా నిలిచింది. అసోంలో ఏర్పాటు చేసిన తొలి ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటీని శనివారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. దిబ్రూగడ్‌లోని మొరాన్ బైపాస్ వద్ద తీర్చిదిద్దిన ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటీపై సీ130జే విమానంలో మోదీ ల్యాండయ్యారు. తొలుత చబువా ఎయిర్‌ఫీల్డ్‌కు చేరుకున్న ప్రధాని మోదీ అక్కడ సీ 130 జే విమానం ఎక్కి మొరాన్ బైపాస్ ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిలో దిగారు. అదే ఈఎల్ఎఫ్‌పై ఆధునిక యుద్ధ విమానాలైన రఫేల్, సుఖోయ్-30, హెలికాప్టర్ల విన్యాసాలను ఆయన తిలకించారు. దాదాపు 40 నిమిషాలు పాటు ఈ విన్యాసాలు జరిగాయి. అంతకుముందే ఈ ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటీ గురించి ప్రధాని మోదీ తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. క్లిష్ట సమయంలో సహాయ కార్యకలాపాలకు, అత్యవసర ప్రతిస్పందనకు ఈ ఈఎల్ఎఫ్ కీలకమని పేర్కొన్నారు.

**ఈఎల్ఎఫ్ ప్రత్యేకత ఇదే**

చైనా సరిహద్దులకు సమీపంలో దేశ రక్షణకు ఈ ఈఎల్ఎఫ్ కీలకం కానుంది. 4.2 కిలోమీటర్ల పొడవైన ఈ హైవే కోసం దాదాపు 100 కోట్లు ఖర్చు చేశారు. అత్యవసర సమయాల్లో సైనిక, పౌర విమానాల ల్యాండింగ్, టేకాఫ్ కోసం భారత వైమానిక దళం(ఐఏఎఫ్) సమన్వయంతో ఈ ఈఎల్ఎఫ్‌ను ప్రత్యేకంగా అభివృద్ధి చేశారు. దీని వల్ల సరిహద్దు ప్రాంతాల్లో ఉద్రిక్తతలు జరిగినప్పుడు భారత వాయుసేన వేగంగా స్పందించేందుకు అవకాశం ఉంటుంది. 40 టన్నుల వరకు యుద్ధ విమానాలను, 74 టన్నుల గరిష్ఠ టేకాఫ్ బరులవు గల రవాణా విమానాలను నిర్వహించగలదు. టేకాఫ్, ల్యాండింగ్‌కు అనుకూలంగా దీనిని రూపొందించారు. ఇప్పటికే పశ్చిమ, ఉత్తర, మధ్య భారత్‌లో ఈ ఈఎల్ఎఫ్‌లు ఉన్నాయి. రూ. 5,450 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను కూడా ప్రధాని మోదీ ప్రారంభించారు. ఇవి ఈశాన్య ప్రాంతంలో కనెక్టివిటీ, డిజిటల్ మౌలిక సదుపాయాలు, ఉన్న విద్య వంటి అంశాలను బలోపేతం చేసే లక్ష్యంగా ఉన్నాయి. శనివారం మధ్యహ్నం బ్రహ్మపుత్ర నదిపై వంతెనను, ఈశాన్య ప్రాంతానికి డేటా సెంటర్ సహా అసోంలోని పలు ప్రాజెక్టులను ప్రధాని మోదీ శనివారం ప్రారంభించనున్నారు. బ్రహ్మపుత్రపై దాదాపు రూ.3,030 కోట్ల వ్యవయంతో నిర్మించిన కుమార్ భాస్కర్ వర్మ సేతును ప్రధాని ప్రారంభిస్తారు. 2019 ఫిబ్రవరి 9న ఈ వంతెనకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. అలాగే పీఎం-ఈబస్సు సేవా కింద 225 ఎలక్ట్రిక్ బస్సులను కూడా ప్రారంభించనున్నారు.

**మోదీ మణిపుర్ వెళ్లాలని టికెట్ బుక్ చేసిన కాంగ్రెస్**

మరోవైపు ప్రధాని మోదీ అసోం పర్యటనపై కాంగ్రెస్ పార్టీ విమర్శలు గుప్పించింది. ఉద్రికత్తలు జరుగుతున్న మణిపుర్‌లో కాకుంకడా మోదీ అసోం పర్యటించడాన్ని కాంగ్రెస్ నేత పవన్ ఖేరా విమర్శించారు. అసోం నుంచి మణిపుర్‌కు కేవలం గంటలో వెళ్లొచ్చని అన్నారు. మణిపుర్‌కు వెళ్లాలని, ప్రధాని హామీ ఇస్తే ప్రజలు నిర్భయంగా ఉంటారని తెలిపారు. తాము ప్రధానికి విమానం టికెట్ కూడా బుక్ చేశామని ఎద్దేవా చేశారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. '2023 నుంచి మణిపుర్‌లో అల్లర్లు జరుగుతూనే ఉన్నాయి. ఆదివారం జరిగిన దాడులతో ఉద్రిక్తతలు మరింతగా పెరిగాయి. మీరు ఈ రోజు అసోంలోనే ఉన్నారు. మణిపుర్ వెళ్లడానికి వీలుగా గువాహటి విమానాశ్రయం నుంచి ఇంఫాల్‌కు విమానం టికెట్ బుక్ చేశాం. మీ ఫోన్ నంబర్ నా దగ్గర లేకపోవడం వల్ల విమాన టికెట్‌ను సోషల్ మీడియా షేర్ చేస్తున్నా. దయచేసి దానిని ఉపయోగించుకుని మణిపుర్ వెళ్లండి' అని పవన్ ఖేడా టికెట్‌ను పోస్ట్ చేశారు. దీనిపై బీజేపీ నేతలు విమర్శలు చేస్తున్నారు.

# నార్లపూర్ రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తయ్యేదెప్పుడు







**రైల్వే గేట్ తో గ్రామస్తుల తిప్పలు తీరెదెప్పుడు..**
**రైల్వే గేట్ కష్టాలు తొలగించాలని గ్రామస్తుల ఆందోళన**

**మందమర్రి,ఫిబ్రవరి14(సూర్యరేఖ)** మున్సిపాలిటీ పరిధిలోని మందమర్రి రైల్వేస్టేషన్ సమీపంలోని రైల్వేగేట్ తో రైల్వే అధికారుల నిర్లక్ష్యం, కాంట్రాక్టర్ అలసత్వం మూలంగా తమ తిప్పలు తీరెదెప్పుడోనని గ్రామస్థులు కొన్నేళ్లుగా వేచి చూస్తున్నారు.రైల్వే స్టేషన్ ఉద్భవించినప్పటి నుంచి నార్లపూర్ గ్రామం నుండి పాకిస్తాన్ క్యాంప్, మందమర్రి మండల కేంద్రానికి అనుసంధానంగా ఉన్న గేట్ మూడోవ లైన్ నిర్మాణం కారణంగా రైల్వే గేట్ ఆకస్మికంగా మూసివేయడంతో తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంది.దీంతో ప్రత్యామ్నాయ రహదారి చూపిన తరువాతనే రైల్వే గేట్ ను మూసివేయాలని డిమాండ్ చేస్తూ నార్లపూర్ గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామంలోని రైతులు తమ వ్యవసాయ పనుల కోసం గేటు మీదుగా పంట పొలాలు,చేలకు చేరుకోవాల్సి ఉండగా,గ్రామంలో పాడి రైతులు అధికంగా ఉండగా పాడి రైతులు పాల వ్యాపారులు,విద్యార్థులు, సింగరేణి కార్మికులు ఈ గేటు మీదుగానే ప్రయాణం చేయాల్సిన పరిస్థితి నెలకొంది.దశాబ్దాల కాలంగా గేట్ సౌకర్యం వినియోగించుకున్న గ్రామస్తులకు ఒక్కసారిగా గేటు నిరవధికంగా మూసివేయడంతో గ్రామస్తులకు కష్టాలు వచ్చిపడ్డాయి.పట్టణానికి చేరుకోవాలంటే ఇదివరకు గేటు మీదగా రెండు కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తే పట్టణంలోని మార్కెట్ కు చేరుకొని తమ పనులు పూర్తి చేసుకొని గేట్ మీదుగా గ్రామానికి చేరుకునే వారు.ఇప్పుడు గేట్ ను మూసివేయడంతో గ్రామస్థులు గ్రామం నుండి మార్కెట్ కు వెళ్లాలంటే అందుగులపేట,పాత బస్టాండ్,మీదుగా మార్కెట్ వరకు సుమారు ఏడు కిలోమీటర్లు తిరిగి రావాల్సి వస్తుందని,దీంతో దూర భారం పెరగడంతో పాటు సమయం వృధా అవుతుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వెంటనే ప్రత్యామ్నాయంగా రహదారి సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు గత వారం రోజులుగా వివిధ రూపాల్లో ఆందోళనలు కొనసాగిస్తున్నారు. ఆందోళనలో బాగంగా గ్రామస్థులు రైల్వే అండర్ బ్రిడ్జి పనులకు వెళ్ళే వాహనాలను అడ్డుకొని నిరసన వ్యక్తం చేశారు.గ్రామస్తులు ఇబ్బందులను తీర్చేందుకు గత ఐదు సంవత్సరాల క్రితం రైల్వే అధికారులు నూతనంగా రైల్వే అండర్ గురించి పనులను చేపట్టారు.టెండర్ పనులను దక్కించుకున్న కాంట్రాక్టర్ నత్తనడకన పనులు ప్రారంభించినప్పటికీ,కొన్ని కారణాలతో కాంట్రాక్టర్ మారడంతో పనులను నిదానంగా చేపట్టిన మూలంగా గత నాలుగు సంవత్సరాలుగా అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులు సాగుతూనే ఉన్నాయి. మూడోవ లైన్ నిర్మాణ పనుల నిమిత్తం నాలుగు రోజుల పాటు గేటు మూసివేస్తున్నామని 15 రోజులకు ముందు గ్రామస్తులకు రైల్వే అధికారులు సమాచారం అందించిన అనంతరం గేటును నిరవధికంగా ముసివేశారు.ఇదే అదునుగా భావించిన రైల్వే అధికారులు పర్మనెంట్ గా గేటును మూసివేయడంతో గ్రామస్థులు ఆందోళన బాట పట్టారు.గత నాలుగు సంవత్సరాలుగా రైల్వే అండర్ బ్రిడ్జి పనులు నత్తనడకన కొనసాగుతుండటం పట్ల గ్రామస్తులు రైల్వే అధికారులు కాంట్రాక్టర్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అండర్ బ్రిడ్జి పనులు పూర్తి కాకముందే గేటును మూసివేయడం సరైనది కాదంటూ వెంటనే కొనసాగించాలని లేదంటే ప్రత్యామ్నాయంగా రహదారి సౌకర్యం కల్పించాలని భీష్మించుకున్నారు.మూడోవ లైన్ నిర్మాణం పనులను పర్యవేక్షించేందుకు విచ్చేసిన రామగుండం ఆర్పిఎఫ్ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్ అడిషనల్ డివిజనల్ రైల్వేమేనేజర్ (ఏడిఆర్ఎం) సికింద్రాబాద్ ఏ సంజీవ్ రావు,రైల్వే ఏఎస్పై ఎం.నాగరాజు ఏఎస్పై ఆర్పిఎఫ్ బెల్లంపల్లి మోహన్ రాథోడ్,లకు గ్రామస్థులు వినతి పత్రం సమర్పించారు.దీనిపై స్పందించిన రైల్వే అధికారులు ప్రత్యామ్నాయ రహదారి సౌకర్యాలపై పరిశీలించి రైల్వే ఉన్నతాధికారులతో చర్చించి రహదారి సౌకర్యం కల్పనకు కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు ఆందోళన విరమించారు.

# ఓడిన ప్రజలతోనే ఉంటా







**ప్రజా సమస్యలపై పోరాడుతూనే ఉంటాను..**
**మద్దూరి భానుచందర్**

**రామయంపేట,ఫిబ్రవరి14(సూర్యరేఖ)** ఎన్నికల్లో గెలుపు,ఓటములు సహజమని ఓడిన, గెలిచిన ప్రజల్లో ఉండే వారికి ప్రాధాన్యత ఉంటుందని బీఆర్ఎస్ తరపున కౌన్సిలర్ అభ్యర్థిగా ఆరో వార్డులో పోటీ చేసి ఓటింగ్ పాలైన మద్దూరి భానుచందర్ అన్నారు.ఆరవ వార్డు ఓటర్లు తనను ఆదరించి 378 ఓట్లు వేశారని తక్కువ ఓట్లతో ఓటమి పాలు కావడం జరిగిందన్నారు. అయినప్పటికీ ప్రజా సమస్యలపై తాను ఎప్పుడు ముందుంటానని, కాలనీలో ప్రజలకు ఈ సమస్య వచ్చిన పరిష్కరించడానికి పోరాడుతానని ఆయన అన్నారు. అలాగే తనపై నమ్మకం నుంచి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించడం అట్లా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటానని,ప్రజా సమస్యలు పరిష్కరించడమే తన ధ్యేయమన్నారు.

# చిన్న అనంతగిరి శివాలయంలో మహాశివరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి





రాజేంద్రనగర్,ఫిబ్రవరి14(సూర్యరేఖ) మహా శివ రాత్రి ఉత్సవాలను పురస్కరంచుకొని రాజేంద్ర నగర్ సర్కిల్లో ఏర్పాట్లను చేపట్టారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ అత్తాపూర్ చిన్న అనంతగిరి శివాలయం మహాశివరాత్రి సందర్భంగా 51వ మహాశివరాత్రి వేడుకలు ప్రణవభక్త సమాజం ఆధ్వర్యంలో ఘనంగా సిద్ధం చేశారు.మూడు రోజుల కార్యక్రమంలో మొదటి రోజు గణపతి హోమంతో పాటు ఆదివారం ఉదయం 3 గంటల సమయం నుంచి శివాలయంలో అభిషేక కార్యక్రమాలు పెద్ద ఎత్తున భక్తులంతా వచ్చి ప్రతి సంవత్సరంలాగే దర్శించుకుంటారని వివరించారు. దాదాపుగా గత సంవత్సరంలో 50 వేలకు పైగా చేరుకు దర్శించుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సంవత్సరం 60 వేల నుంచి70 వేల భక్తులు రానున్నట్టుగా అంచనా వేసి అన్ని ఏర్పాట్లను ఇప్పటికే నిర్వహించడం జరిగిందన్నారు.పలీసు సిబ్బందితోపాటు విద్యుత్ శాఖ వారు కూడా ప్రతి ఒక్క అధికారి చిన్న అనంతగిరి శివాలయానికి ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా సహకరిస్తున్నారని,వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.దీంతో పాటు సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. గత 50 సంవత్సరాలుగా ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రణవభక్త సమాజం అధ్యక్షులు మొంద్ర నరసింహ్మా సలహాదారుడు మల్లారెడ్డిలు వివరించారు.ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున వచ్చి దర్శించుకుని అన్నదాన కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

## పుల్వామా ఉగ్రదాడిలో వీర మరణం పొందిన సైనికులకు కొవ్వత్తులతో నివాళులు..

**నివాళులు అర్పించిన తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక**



**మందమర్రి,ఫిబ్రవరి14(సూర్యరేఖ)** 2019 ఫిబ్రవరి 14న జరిగిన దారుణ ఘటన పుల్వామా దాడిలో 40 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు అమరులు కాగా,దేశం కోసం ప్రాణాలు అర్పించిన వీర జవాన్లకు సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం, తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు.శనివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్డులో గల అమర వీరుల స్తూపం ఆవరణలో వీర మరణం పొందిన అమర జవాన్లను స్మరించుకుంటూ కొవ్వత్తులతో నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... అమర సైనికుల త్యాగం మరువలేనిదని భారతదేశ చరిత్రలో ఒక చీకటి రోజు అని,2019,ఫిబ్రవరి14న జమ్మూకశ్మీర్‌లోని పుల్వామాలో సైనిక కాన్వాయ్‌పై ఉగ్రవాదులు జరిపిన ఆత్మాహుతి దాడిలో 40 మంది సీఆర్‌పీఎఫ్ జవాన్లు అమరులయ్యారని,ఈ ఘటన జరిగి శనివారానికి ఏడేళ్లు అయిన సందర్భంగా దేశ సేవలో ప్రాణ త్యాగం చేసిన వీర జవాన్లకు నివాళులు అర్పించామని తెలిపారు.అమర సైనికుల త్యాగం మరువలేనిదని గుర్తుచేసుకున్నారు.దేశం పట్ల అమర జవాన్ల అంకితభావం ఎన్నటికీ మరువలేనిదని పేర్కొన్నారు.వారి త్యాగం,దేశం పట్ల అచంచలమైన అంకితభావాన్ని రాబోవు తరాలు ఎన్నటికీ మరిచిపోవని అన్నారు.పుల్వామా వీర జవాన్లకు దేశం రుణపడి ఉందని,దేశసేవలో ప్రాణ త్యాగం చేసిన వీర జవాన్లకు హృదయపూర్వక నివాళులు అర్పిస్తున్నానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారులు ఐక్య వేదిక,సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు,బిసి సంఘాల నాయకుడు గజేల్లి వెంకటయ్య, గౌరవ అధ్యక్షుడు రాళ్లబండి రాజన్న,ప్రధాన కార్యదర్శి పూదరి నర్సయ్య నాయకులు ఏ.రాజేశం,సిహెచ్ రామస్వామి,రాజిరెడ్డి,జి.లక్ష్మణ్,పోషన్న, సత్యనారాయణ,బి.మల్లయ్య,నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి సందర్భంగా శ్రీదుబ్బరాజేశ్వర స్వామివారికి పట్టు వస్త్రాలు,ముత్యాల తలంబ్రాలు సమర్పించిన జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ దంపతులు..

**పూర్ణకుంభంతో స్వాగతం పలికిన ఆలయ అర్చకులు**



**జగిత్యాల జిల్లా,ఫిబ్రవరి14(సూర్యరేఖ)** మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం సారంగాపూర్ మండలం పెంబట్ల కోనాపూర్ గ్రామంలో వెలసిన శ్రీదుబ్బరాజేశ్వర స్వామివారి కళ్యాణ మహోత్సవానికి జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ దంపతులు హాజరై పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.అనంతరం ఆలయ అర్చకులు,వేద పండితులు కలెక్టర్ దంపతులను ఆశీర్వదించి శాలువాతో ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు.దుబ్బరాజన్న ఆలయ ఆవరణలో ఏర్పాటుచేసిన కల్యాణవేదికపై శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని జిల్లా కలెక్టర్ దంపతులు మరియు విశేషంగా హాజరైన భక్తులు తిలకించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ మాట్లాడుతూ..మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రజలందరికీ ఆధ్యాత్మిక శాంతి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని మరియు శివపార్వతుల దివ్య ఆశీస్సులు జిల్లా ప్రజలందరికీ కలగాలని ఆకాంక్షించారు.జాతరకు విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని శానిటేషన్ పారిశుద్ధ్య నిర్వహణ నిరంతరం చేపట్టాలని,భక్తుల అధిక రద్దీని దృష్టిలో ఉంచుకొని సురక్షిత త్రాగునీటి సౌకర్యం సమృద్ధిగా కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అందరు అధికారులు సమన్వయంతో పని చేస్తూ భక్తులందరికీ అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ సుప్రియ,ఆలయ ఈవో అనూష,ఎమ్మార్వో వహీద్,ఎంపీడీవో సలీం, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## భారత్-పాకిస్థాన్ సరిహద్దుల్లో రూ.40 కోట్ల విలువైన హెరాయిన్ జారవిడిచిన డ్రోన్

భారత్-పాకిస్థాన్ సరిహద్దుల్లోని ఆర్ఎస్ పురా సెక్టార్ ప్రాంతంలో రూ.40 కోట్లకు పైగా విలువైన 6.5 కిలోల హెరాయిన్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పాకిస్థాన్ నుంచి వచ్చిన డ్రోన్ వీటిని జారవిడిచినట్లు అనుమానిస్తున్నారు. శుక్రవారం రాత్రి అనుమానిత డ్రోన్ కదలికలను స్థానికులు గుర్తించి అధికారులకు సమాచారం ఇచ్చారు. ఆ డ్రోన్ ఏదో పదార్థాన్ని జారవిడిచినట్లు స్థానికులు వారికి తెలిపారు. దీంతో పోలీసులు బీఎస్ఎఫ్ దళాలతో కలిసి ఆ ప్రాంతంలో తనిఖీలు చేశారు. స్థానిక పొలాల్లో పెద్ద ఎత్తున హెరాయిన్‌ను గుర్తించారు.దాని మొత్తం విలువ రూ.40 కోట్లకు పైగా ఉంటుందని భావిస్తున్నారు. దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. మరోవైపు, కథువా జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో డ్రోన్‌ల ద్వారా పాక్ నుంచి హెరాయిన్‌ను అక్రమంగా తరలిస్తున్నారనే ఆరోపణలతో ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు.వీరిని పంజాబ్‌లోని పఠాన్‌కోట్‌కు చెందిన జతిన్, కథువాలోని జఖ్‌బార్‌కు చెందిన డానిష్ డోగ్రాలుగా గుర్తించారు. వీరికి పాకిస్థాన్ స్మగ్లర్లతో సంబంధాలు ఉన్నట్లు గుర్తించారు.

# ఆర్ వెంకటాపూర్ సర్పంచ్ ఫ్లెక్సీ చించివేతపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

**రామాయంపేట,ఫిబ్రవరి14(సూర్యరేఖ)**రామాయంపేట పట్టణంలో అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన ఒక సర్పంచ్ కు చెందిన ఫ్లెక్సీని గుర్తు తెలియని వ్యక్తులు చించి వేసి,ధ్వంసం చేయడం చర్చనీయాంశంగా మారింది.రామాయంపేట మండలంలోని ఆర్ వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ వెంకుగారి ఉమాసంజీవరెడ్డి మహాశివరాత్రి సందర్భంగా పట్టణములోని సిద్దిపేట చౌరస్తా, మెదక్ చౌరస్తాల వద్ద మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు,మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు,నూతనంగా గెలిచిన కౌన్సిలర్ గజవాడ నాగరాజు,కు శుభాకాంక్షలు తెలుపుతూ శుక్రవారం సాయంత్రం ఫ్లెక్సీలు కట్టారు.ఫ్లెక్సీలు కట్టిన అదే రోజు సాయంత్రం కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు సర్పంచ్ ఫ్లెక్సీలు చించి వేసి,ధ్వంసం చేశారు.ఈ విషయమై సర్పంచ్ భర్త సంజీవరెడ్డి సోదరుడు వెంకట్ రెడ్డి రామాయంపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అయితే అధికార పార్టీకి చెందిన ఉమాసంజీవరెడ్డి ఫ్లెక్సీలు చించివేసి ధ్వంసం చేయడం పట్ల





పట్టణంలో పలువురు ఈ విషయమై చర్చించుకుంటున్నారు.ఎవరు చించి వేశారనే విషయమై చర్చ జరుగుతుంది. సంజీవరెడ్డికి గిట్టని వ్యక్తులే ఈపని చేశారని అంటున్నారు.వారు అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన వారని విశ్వాసనీయంగా తెలిసింది

**ఎస్సై బాలరాజు వివరణ..**

రామాయంపేట ఎస్సై బాలరాజు దృష్టికి తీసుకెళ్లగా ఫ్లెక్సీ ధ్వంసం చేసిన విషయమై తమకు ఫిర్యాదు అందినట్లు తెలిపారు.విచారణ జరుపుతున్నామని, సిసి ఫుటేజ్ పరిశీలిస్తున్న మని తెలిపారు.కోర్టు నుంచి అనుమతి తీసుకొని బాధ్యులపై చట్టబద్ధమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు.

# ముస్తాబైన శివాలయాలు







**కాశ్మీరా మహాపుణ్యక్షేత్రంలో ప్రత్యేక పూజలో పాల్గొన్న ఏసీపీ వసుంధర**

**ఖమ్మం,ఫిబ్రవరి14(సూర్యరేఖ)** మహాశివరాత్రిని పురస్కరించుకొని కల్లూరు మున్సిపాలిటీ లోని శ్రీకాశ్మీర్ మహాదేవ క్షేత్రం పూర్వము కాకతీయుల కాలంలో 11వ శతాబ్దంలో వెలిసిన శ్రీశివాలయ అప్పయ్య స్వామి దేవస్థానము ఇక్కడ లింగాకారంలో వెలిసిన స్వామివారికి అభిషేకములు చేసినచో కోరికలు తప్పక తీరుతాయని భక్తుల నమ్మకం..ఈ ఆలయం ఇటీవల కాలంలో శిథిలావస్థలో ఉండడంతో దేవాదాయశాఖ వారి ఆధ్వర్యంలో భక్తులు కాకతీయ సిమెంట్ సుగర్స్ పరిశ్రమ వారి సహకారంతో ఆలయ జీర్ణోద్ధరణ జరిగింది. ప్రతిరోజు నిత్య దూప దీప నైవైద్యములతో దేదీప్యమానంగా వెలుగుతున్న ఈ ఆలయంలో స్వస్తి శ్రీచాంద్రమానేన విశ్వాసు నామ సంవత్సర మాఘ బహుళ త్రయోదశి అనగా ఆదివారం నుండి ఈ యొక్క ఉత్సవాలు జరుగుతాయని ఆలయ పరిపాలకులు తెలిపారు. చిన్న కోరు కొండిలోని భ్రమరాంబ శివాలయం, రావికంపాడులోని గంగా పరమేశ్వర దేవాలయం, లింగాలలోని భద్రకాళి దేవాలయం,కల్లూరులోని కనకగిరి శివాలయం,ఎన్ఎస్పి క్రాస్ రోడ్ లోని భద్రకాళి సమేత దేవాలయాలు,ఆదివారం జరుగు మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శివాలయాలు రంగురంగుల విద్యుత్ దీపాలతో జిగేల్ జిగేల్ మంటూ ముస్తాబయ్యాయి.14వ తేదీ శనివారం ఉదయం సుప్రభాత సేవ గణపతి పూజ పుణ్యాహవాసనం అభిషేకాలు తీర్థ ప్రసాదములు అంకురారోపణ సేవా సహస్రనామార్చన తీర్థప్రసాదముల వినియోగం 15వ తేదీ ఆదివారం ఉదయం మహాశివరాత్రి రోజున సుప్రభాత సేవ ఏకరూప రుద్రాభిషేకములు పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం లింగోద్భవ కాలంలో విశేష అభిషేకములు,16వ తేదీ సోమవారం సుప్రభాత సేవ,మహాన్యాస పూర్వక రుద్రాభిషేకములు స్వామివారి తెప్పోత్సవం సాంస్కృతిక కార్యక్రమాలు,తీర్థ ప్రసాద వినియోగము,17వ తేదీ సుప్రభాత సేవ మహాన్యాస పూర్వక రుద్రాభిషేకంలు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని ఆలయ పరిపాలకులు ఎస్వీడి ప్రసాద్ తెలిపారు.ఈ దేవాలయాలకు ఆంధ్ర, తెలంగాణ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారని ఆలయ పరిపాలకులు తెలిపారు.ఉదయం 11 గంటల నుంచి మహా అన్నదాన కార్యక్రమంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని ఆలయ అర్చక సిబ్బంది సురేష్ శర్మ భక్త బృందం తెలిపారు.

# ఫలించిన మైనంపల్లి అభివృద్ధి మంత్రం

**ఎన్నికల ప్రచారంలో జోష్ నింపిన మైనంపల్లి పర్యటనలు..**
**పట్టణ అభివృద్ధికి కట్టుబడి ఉంటానని గట్టి హామీ..**
**తనను నమ్మి ఓట్లు వేయాలని కోరిన మైనంపల్లి హనుమంతరావు..**
**కాంగ్రెస్ వైపు మొగ్గుచూసిన పట్టణ ఓటర్లు..**

**రామాయంపేట,ఫిబ్రవరి14(సూర్యరేఖ)**

రామయంపేట మున్సిపల్ ఎన్నికలను అధికార కాంగ్రెస్ పార్టీ ఒక సవాలుగా తీసుకుంది.మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు,మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావ్ ఈ ఎన్నికలను చాలెంజిగా తీసుకోవడం జరిగింది.నామినేషన్ల మొదలుకొని ప్రచారం ముగిసే వరకు ప్రతిరోజు మున్సిపాలిటీలో ఉండడంతోపాటు ప్రతి వార్డులో ఇంటింటా తిరుగుతూ అభ్యర్థుల తరపున ప్రచారాలు ముమ్మరం చేశారు.ఎక్కడ కూడా విమర్శకులకు తావివ్వకుండా తమదైన శైలిలో అభివృద్ధి మంత్రాన్ని ప్రజలకు వివరించడం జరిగింది.మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ప్రతి వార్డులో తిరుగుతూ గతంలో తనను ఆదరించిన విధంగానే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను కోరారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని అలాగే తనపై నమ్మకం ఉంచి అభ్యర్థులను గెలిపిస్తే రామాయంపేటను రాష్ట్రంలోని ఉత్తమంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు.రామయంపేట మున్సిపాలిటీలో 12వార్డులకు గాను 8వార్డులు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది.మైనంపల్లి ఇచ్చిన హామీలు ప్రజల్లోకి బలంగా వెళ్లడం జరిగింది. అంతేకాకుండా ఏక్కడ కూడా ప్రతిపక్షాల గురించి ఎక్కువ మాట్లాడకపోవడం కేవలం అభివృద్ధి గురించి మాత్రమే మాట్లాడడం ఎన్నికల ఫలితాలకు అనుకూలంగా మారిందని ప్రజలు చర్చించుకుంటున్నారు. మున్సిపాలిటీ పరిధిలో నిలిచిపోయిన పలు అభివృద్ధి పనులు ఇప్పుడైనా ప్రారంభమవుతాయని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

**ఆచితూచి అభ్యర్థుల ఎంపిక..**

కాంగ్రెస్ పార్టీలో కౌన్సిలర్ అభ్యర్థులు చాలామంది బీఫామ్ కోసం ప్రయత్నాలు చేశారు.అయినప్పటికీ పూర్తి సర్వే అనంతరం అభ్యర్థులను ఎంపిక చేసినట్లు సమాచారం. కొంతమంది నిరుత్సాహపరులు రెబల్గా నామినేషన్లు వేసిన తగిన ఓట్లు రాలేదు.అలాగే ఎక్కడ కూడా అభ్యర్థులకు రెబల్ అభ్యర్థుల నుండి,ప్రతిపక్ష అభ్యర్థుల నుండి ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు హనుమంతరావు అందుబాటులో ఉండడంతో పాటు మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జిగా మహిపాల్ రెడ్డిని నియమించి



ఇప్పటికప్పుడు సమాచారాన్ని తీసుకొని ఎక్కడైనా సమస్య వస్తే వెంటనే పరిష్కరించారు. మొత్తానికి ఈ ఎన్నికల్లో అభ్యర్థుల కంటే ఎక్కువ మైనంపల్లి హనుమంతరావు,ఎమ్మెల్యే రోహిత్ రావు ఎక్కువ కృషి చేయడం గమనార్హం.

## ఫిబ్రవరి 14వాలెంటైన్స్ డే కాదు....

**వీర జవాన్ల బ్లాక్ డే**



**రాజేంద్రనగర్,ఫిబ్రవరి14(సూర్యరేఖ) :** ఫిబ్రవరి 14 వాలంటైన్స్ డే కాదని,దేశం కోసం ప్రాణాలు కోల్పోయిన వీర జవాన్ల త్యాగాన్ని గుర్తు చేసుకుంటూ ఫిబ్రవరి 14న బ్లాక్ డే నిర్వహించాలని,అప్పుడే వారి త్యాగానికి నిజమైన గౌరవం దక్కుతుందని విశ్వహిందూ పరిషత్ లక్ష్మీగూడ ప్రఖండ వారు ఆరోపించారు.ఈ మేరకు శనివారం జిహెచ్ఎంసి జల్ పల్లి గ్రామంలో వాలంటైన్స్ డేను వ్యతిరేకిస్తూ,వీర జవాన్ల వీర గతి పొందిన దినం బ్లాక్ డేగా జరుపుకోవాలని కోరుతూ విశ్వహిందూ పరిషత్ లక్ష్మీగూడ ప్రఖండ ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..హిందూ అమ్మాయిలు లవ్ జిహాద్ భారీన పడకుండా,ఫిబ్రవరి 14న వాలెంటైన్స్ డే జరుపుకోకుండా ఉండాలని కోరారు.అదే రోజున 2019 ఫిబ్రవరి 14న దేశాన్ని రక్షించే వీర జవాన్లు ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు.ఫిబ్రవరి 14 అంటే వాలెంటైన్స్ డే కాదని వీర జవాన్ల మృతిని స్మరించుకుంటూ బ్లాక్ డేగా గుర్తించాలని డిమాండ్ చేశారు.

## ఆర్ఎన్ఐ రిజిస్ట్రేషన్ ఉన్న అన్ని పత్రికలకు అక్రెడిటేషన్లు ఇవ్వాలి

**చిన్న పత్రికలపై చిన్న చూపు తగదు**
**టీడబ్ల్యూజేఫ్ రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య**
**17న"ఛలో సమాచార భవన్"కు పిలుపు**

**మంచిర్యాల,ఫిబ్రవరి14(సూర్యరేఖ):**



కేంద్ర ప్రభుత్వ సంస్థ ఆర్ఎన్ఐ పీఆర్ జీఐ రిజిస్ట్రేషన్ ఉన్న అన్ని పత్రికలకు ఎంప్యానల్మెంట్ తో సంబంధం లేకుండా అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 17వ తేదీన "ఛలో సమాచార భవన్" కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షుడు,రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య తెలిపారు. శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ. హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని రాష్ట్ర సమాచార పౌరసంబధాల కమిషనర్ కార్యాలయం (సమాచారభవన్) ఎదుట జరిగే జర్నలిస్టుల నిరసన కార్యక్రమంలో వివిధ పత్రికల నిర్వహకులు,జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం 44 వేలకు పైగా అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వనున్నట్లు ప్రకటించినప్పటికీ కేవలం ఎంపానల్మెంట్ అయిన కొన్ని పత్రికలకు,చానళ్ళకు మాత్రమే ఇస్తూ మిగతా పత్రికలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు.గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఎంపానల్మెంట్ తో సంబంధం లేకుండా ఆర్ఎన్ఐ గుర్తింపు ఉన్న అన్ని పత్రికలకు ఆయా పత్రికల సర్క్యులేషన్ ఆధారంగా జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డులిచ్చే వారని,తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఆ పద్దతిని తుంగలో తోక్కి పత్రికలకు ఎంప్యానల్ ముసుగు తొడిగి,నిబంధనల పేరుతో చిన్న,మధ్య తరహా పత్రికలను పాతాళానికి తొక్కారని ఆయన ధ్వజమెత్తారు.తెలంగాణ స్వరాష్ట్రంలోనే చిన్న మధ్య తరహా పత్రికలకు వాటిలో పనిచేస్తున్న జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగుతుందని మామిడి సోమయ్య ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ తొలి ప్రభుత్వం జర్నలిస్టులకు చేసిన అన్యాయంపై ఆనాడు గొంతెత్తిన ఈనాటి పాలకులు అధికారంలోకి వచ్చి రెండేండ్లయినా. అనేక పత్రికలను ఎంపానల్మెంట్ చేయకుండా జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నారనని ఆయన ధ్వజమెత్తారు.తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే జర్నలిస్టులందరికీ సరైన న్యాయం చేస్తామని నమ్మబలికిన పాలకులు మీడియా అక్రిడిటేషన్ ల విషయంలోనే వివక్ష చూపుతూ చిన్న మధ్య తరహా పత్రికలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు.కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన ఆర్ఎన్ఐ,పీఆర్జీఐ గుర్తింపు ఉన్న పత్రికలను ఎంప్యానల్ చేయకుండా రెండేళ్లుగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని,కనీసం అక్రెడిటేషన్లు ఇవ్వకుండా అణిచివేస్తున్నారని ధ్వజమెత్తారు.మరోవైపు ఎంప్యానల్ లిస్టులో ఉన్న చాలా పత్రికలను ఆ జాబితా నుంచి తొలగించి జర్నలిస్టులను ఆందోళనకు గురిచేస్తున్నారని ఆరోపించారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో సందర్భాన్ని బట్టి దరఖాస్తు చేసుకుంటే అడ్వర్టయిజ్మెంట్ తో పాటు అక్రెడిటేషన్ ఇచ్చే వారని,ప్రస్తుతం అడ్వర్టయిజ్మెంట్ల సంగతి దేవుడెరుగు గానీ..కనీసం అక్రెడిటేషన్ కార్డు ఇవ్వకపోవడం దుర్మార్గమని అన్నారు.ప్రభుత్వ వివక్ష కారణంగా స్వరాష్ట్రంలో చిన్న పత్రికల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని,దీని వల్ల ఎంతో మంది సీనియర్ జర్నలిస్టులకు పత్రికల నిర్వహణ భారమవుతుందని అన్నారు.దీనికి తోడు మూలిగే నక్కమీద తాటికాయపడ్డట్టు ఎంప్యానల్లో ఉన్న పత్రికలను ఆ జాబితా నుంచి తొలగించడం చాలా భాదాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పునరాలోచన చేసి ఆర్ఎన్ఐ,పీఆర్జీఐ రిజిస్ట్రేషన్ కలిగి ఉన్న ప్రతి పత్రికకు అక్రిడిటేషన్ కార్డులు గతంలో మాదిరిగా ఇవ్వాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు.అదేవిధంగా ఆయా పత్రికలకు ఎంప్యానల్తో సంబంధం లేకుండా నెలకు కనీసం ఒక అడ్వర్టయిజ్మెంట్ ఇవ్వాలని,ప్రింటింగ్ ప్రెస్ కోసం ఒక ఎకరం భూమిని ప్రభుత్వ నామినల్ ధరకు ఇచ్చి ప్రింటింగ్ ప్రెస్ ఏర్పాటుకు రుణ సదుపాయం కల్పించాలని కోరారు.జర్నలిస్టులకు అక్రెడిటేషన్ ఉన్న జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీలో ప్రయాణించేందుకు ఉచిత బస్ పాస్ ఇవ్వాలని జర్నలిస్టులకు టోల్ గేట్ మినహాయింపు ఇవ్వాలని హెల్త్కార్డులు భీమా సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఘనంగా న్యూజెన్ దిడిలైట్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు





**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి14(సూర్యరేఖ)** గుడిమల్కాపూర్ డివిజన్ తాళ్లగడ్డ ప్రాంతంలోని రాజలింగయ్య కబడ్డీ స్టేడియంలో న్యూజెన్ ది డిలైట్ స్కూల్ వార్షికోత్సవ క్రీడా వేడుకలు రెండు రోజుల కార్యక్రమం పాఠశాల ప్రిన్సిపాల్ స్వేతా కాపూరి పర్యవేక్షణలో ఆరోహన్ ష్టై హై నామ కరణంతో దేశభక్తి,సాంస్కృతిక,నృత్య ప్రదర్శనలతో వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మొదటి రోజు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల విద్య ప్రాంతీయ జాయింట్ డైరెక్టర్ ఎం.సోమిరెడ్డి,ప్రత్యేక అతిథిగా టప్పాచబుత్ర సర్కిల్ పోలీస్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ,గౌరవ అతిథులుగా డిప్యూటీ ఈఓ గోల్కొండ పి.పరమేశ్వరమ్మ డిప్యూటీ ఈఓ నాంపల్లి బి.వెంకటేశ్వర్లు డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ (ఆసిఫ్ నగర్1) మొహమ్మద్ ముస్తఫా, గుడిమల్కాపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు దేవర వంశీ హాజరయ్యారు. న్యూజెన్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ అధినేత ట్రస్మా ఆసిఫ్ నగర్ మండల కోశాధికారి కె.రామ్ కుమార్ అతిధులను హృదయపూర్వకంగా



ఆహ్వానిస్తు శాలువాలతో సత్కరించి పుష్ప గుచ్చాలు అందజేసి వేదికపైకి సిబ్బంది విద్యార్థులు హృదయపూర్వకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వళన గావించి వేడుకలను ప్రారంభించారు. విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు సహస క్రీడలు చూపరులను ఆకట్టుకొన్నాయి. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ. విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని అత్యున్నత శిఖరాలను చేరుకోవాలన్నారు. క్రమశిక్షణతో రాణించి పాఠశాల పేరు ప్రఖ్యాతులను అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింప జేయాలని పిలుపునిచ్చారు. క్రీడలు, విద్య,ఇతర రంగాల్లో రాణిస్తేనే గుర్తింపు లభిస్తుందన్నారు.

## నిరుపేద కుటుంబానికి మంత్రి సహాయం..

సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.80వేలు మంజూరు



**చెన్నూర్,ఫిబ్రవరి14(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర మైనింగ్,కార్మికశాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి తన సేవా భావాన్ని చాటుకున్నారు. భీమారం మండల కేంద్రానికి చెందిన బర్ల అంజలి భర్త సందీప్ శస్త్రచికిత్స కోసం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నారు. వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్)ద్వారా ఎల్వోసీ రూపంలో రూ.80వేలు మంజూరు చేయించారు. ఈ సందర్భంగా మండల నాయకుడు కొక్కుల నరేష్ మాట్లాడుతూ...నిరుపేదలకు వైద్య సహాయం అందించడంలో మంత్రి ఎప్పుడూ ముందుంటారని తెలిపారు. మంత్రి చొరవతో అనేక కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని అవసరమైన వారు ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని సూచించారు. సందీప్ కుటుంబ సభ్యులు మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు కేశవేణి సత్యనారాయణ,కొమ్ము సురేందర్,తదితరులు పాల్గొన్నారు.

## పుల్వామా ఘటనలో వీరమరణం పొందిన జవానులకు నివాళులు..



**మందమర్రి,ఫిబ్రవరి14(సూర్యరేఖ)** 2019ఫిబ్రవరి14న జరిగిన దారుణ ఘటన పుల్వామా దాడిలో 40మంది సీఆర్పీఎఫ్ జవాన్లు అమరులు కాగా,దేశం కోసం ప్రాణాలు అర్పించిన వీర జవాన్లకు ఘనంగా నివాళులు అర్పించారు. మాజీ ఆర్మీ సైనికుడు,ప్రస్తుతం సింగరేణిలో ఎస్& పిసి ఉద్యోగి రాజేష్ పిహ్వాల్‌రాణి పిహ్వాల్ దంపతుల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో పుల్వామా ఉగ్రవాద పేలుళ్ల ఘటనలో వీర మరణం పొందిన అమర జవాన్లను స్మరించుకుంటూ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అమర సైనికుల త్యాగం మరువలేనిదని భారతదేశ చరిత్రలో ఒక చీకటి రోజు అని, 2019,ఫిబ్రవరి14న జమ్మూకశ్మీర్‌లోని పుల్వామాలో సైనిక కాన్వాయ్‌పై ఉగ్రవాదులు జరిపిన ఆత్మాహుతి దాడిలో 40మంది సీఆర్‌పీఎఫ్ జవాన్లు అమరులయ్యారని,ఈ ఘటన జరిగి శనివారానికి ఏడేళ్లు అయిన సందర్భంగా దేశ సేవలో ప్రాణత్యాగం చేసిన వీర జవాన్లకు నివాళులు అర్పించామని తెలిపారు. అమర సైనికుల త్యాగం మరువలేనిదని గుర్తుచేసుకున్నారు. దేశం పట్ల అమర జవాన్ల అంకితభావం ఎన్నటికీ మరువలేనిదని పేర్కొన్నారు. వారి త్యాగం,దేశం పట్ల అచంచలమైన అంకితభావాన్ని రాబోవు తరాలు ఎన్నటికీ మరిచిపోవని అన్నారు. దేశసేవలో ప్రాణ త్యాగం చేసిన పుల్వామా వీర జవాన్లకు దేశం రుణపడి ఉంటుందని అన్నారు.

## శివపార్వతి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లపు శ్రీకాంత్ యాదవ్



**ఉప్పల్,ఫిబ్రవరి14 (సూర్యరేఖ)** రామంతాపూర్ డివిజన్ లో ఒల్డ్ రామంతాపూర్ శ్రీమల్లికార్జున స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి సందర్భంగా శనివారం శివ పార్వతి కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది. కళ్యాణ మహోత్సవ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లపు శ్రీకాంత్ యాదవ్ పాల్గొన్నారు. కార్యక్రమంలో టెంపుల్ ఈ.వో. సురేందర్, శేఖర్ పంతులు ఆలయ చైర్మన్ షాగా శ్రీధర్, మాజీ చైర్మన్ రాజి రెడ్డి,ధర్మకర్తలు కృష్ణ, చంద్రశేఖర్,అరుణ్ సాయి మీటుగౌడ్, జంగయ్య శోభ రవి,కాంగ్రెస్ నాయకులు జంగయ్య, బాబురావు సంతోష్ జి.భాస్కర్ సందీప్ భాస్కర్, బుల్లెట్ అశోక్ రాజురవి కన్నాయాదవ్,మల్లేష్, నరేష్, అనిల్ యాదవ్ కిరణ్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఛత్తీస్‌గఢ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 201వ కోబ్రా బెటాలియన్‌కు చెందిన నలుగురు కమాండోలు ప్రాణాలు కోల్పోయారు. మరో కమాండో ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ధమ్తరి జిల్లాలోని ఖప్రి బైపాస్‌పై శనివారం ఆగి ఉన్న ఒక ట్రక్కును కోబ్రా కమాండోలు ప్రయాణిస్తున్న కారు ఢీకొట్టడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. నక్సలిజంపై పోరాటంలో అంకితభావంతో పనిచేస్తున్న కమాండోలు మరణించడంపై రాష్ట్రవ్యాప్తంగా విషాద ఛాయలు అలుముకున్నాయి. అర్జుని పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, కమాండోలు జగదల్‌పూర్ నుంచి కారులో తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. వేగంగా వచ్చిన కారు ఆగి ఉన్న ట్రక్కును వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు కారు ముందు భాగం ట్రక్కు కిందకు దూసుకెళ్లి నుజ్జునుజ్జయింది. సమాచారం అందుకున్న పోలీసులు, సహాయక బృందాలు ఘటనాస్థలికి చేరుకుని, గ్యాస్ కట్టర్ల సహాయంతో కారులో చిక్కుకున్న వారిని బయటకు తీశాయి. ఈ ప్రమాదంలో ఇద్దరు కమాండోలు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఇద్దరు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో ప్రాణాలు విడిచారు. తీవ్రంగా గాయపడిన మరో కమాండోను ధమ్తరి జిల్లా ఆసుపత్రికి తరలించారు.

# ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని సద్వినియోగపరచుకోండి



**మందమర్రి,ఫిబ్రవరి14(సూర్యరేఖ)** మాతా రిసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద, హైదరాబాద్ కు చెందిన ప్రముఖ ఆయుర్వేద వైద్యులు విశ్వనాథ మహర్షి ఆధ్వర్యంలో ఈనెల 17వ తేదీ (మంగళవారం) ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్టు సింగరేణి యాజమాన్యం శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. కీళ్లు,మోకాళ్ల నొప్పులు బిపి షుగర్ పక్షవాతం,అజీర్ణం, మలబద్ధకం అస్తమా,స్త్రీ సంబంధిత దీర్ఘకాలిక వ్యాధులకు (మాతారిసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద హైదరాబాద్) ఆయుర్వేద వైద్యులు విశ్వనాథ మహర్షిసౌజన్యంతో సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులతో పాటు పరిసర ప్రాంత వాసుల ఆరోగ్య సౌకర్యార్థం ఏరియాలోని సీఈఆర్ క్లబ్ లో ఉదయం10నుండి సాయంత్రం 6గంటల వరకు ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని,ఈ వైద్య శిబిరానికి ఇంతకు మునుపు హాజరైన వారు,కొత్తగా వైద్యం కోసం వచ్చే వారు అందరూ హాజరై ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# ఉప్పల్లోని శ్రీశివ శంకర మహామాయి దేవాలయంలో వార్షికోత్సవం



పూర్ణాహుతి సందర్భంగా అన్న ప్రసాద వితరణ..



**ఉప్పల్,ఫిబ్రవరి14(సూర్యరేఖ)** ఉప్పల్ లోని శ్రీశివ శంకర మహామాయి దేవాలయంలో వార్షికోత్సవం పూర్ణహుతి సందర్భంగా శనివారం అన్న ప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ సభ్యులు ఉప్పొజి బలవంత చారి బిక్షపతి ఈశ్వర్ శ్రీను మధు విజయ్ ప్రశాంత్ పవన్ భవాని సంతోష్ శ్రవణ్ చోల్లేటిపురుషోత్తం బ్రహ్మచారి శ్రీధరచారి,పాలేర్ల సుగ్రీవ, గోపి చరంజీవి పాలకూర్ష దిలీప్ తీగ విట్టల్ రావు గొంది ప్రశాంత్ రెడ్డి,గౌతమ్ బాలరాజ్ జగనాథ్, కృష్ణరెడ్డి గాడిలా సందీప్ చారి కిషన్ గౌడ్ జగన్ నర్సింహారెడ్డి అభిరామ్ సత్తిరెడ్డి శశిధర్, నవీన్ ముడుగొండ రావి శ్రీనివాస్ ప్రవీణ్ రెడ్డి నర్సింహాచారి రావు నర్సింగ్ రావు మహేష్ జగన్ బిక్షపతి రామ్ ప్రకాష్,గోపి చారి,పసుపునేటి రమేష్ వెంకటయ్య, కుమార్ భాస్కర్,చారి బందరపు నగేష్ గౌడ్,నవీన్ గౌడ్ రాజు సందీప్ మహేష్ కుమార్,ప్రశాంత్ కుమార్,పవన్ కుమార్ భవాని శంకర్ లక్ష్మణ్ సంతోష్ కుమార్ బంటి శ్రీను శ్రీనివాస్ గౌడ్,గణేష్ గౌడ్ యదిగౌడ్ వెంకటేష్ తదితర భక్తులు పాల్గొన్నారు.

## శాంతిని పెంచాలి-ప్రేమను పంచాలి..

ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్



**ఉప్పల్,ఫిబ్రవరి14(సూర్యరేఖ)** వెంకట్ రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సత్యానగర్ లో ఫాదర్ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో పిపిహెచ్ చర్చి 20వ వార్షికోత్సవ వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యువ నాయకుడు, ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అరుణ్ మాట్లాడుతూ. సమాజంలో ప్రతి ఒక్కరూ శాంతిని పెంపొందించేందుకు తమ వంతు కృషి చేయాలి,మరియు మనుషుల మధ్య ద్వేషం పోవాలని,అందరూ ప్రేమను పంచుకుంటూ సోదరభావంతో జీవించాలని పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి సర్కార్లో ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి గవర్నమెంట్ స్కీమ్ మీ ఇంటికి వచ్చి ఇప్పిస్తామని కుల మతాలకు అతీతంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఫాదర్ రవీందర్ రెడ్డి సారథ్యంలో గత 20ఏళ్లుగా ఈ చర్చి సమాజానికి అందిస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. ఈ వేడుకలో చర్చి కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు

# చిన్నారులకు ప్రోత్సాహకను అందించిన హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ

**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి14 (సూర్యరేఖ)** జియాగూడ,సబ్జిమండిలోని గంగాపుత్ర భవన్ లో నిర్వహించిన వీది స్కూల్ 5వ వార్షిక దినోత్సవ వార్షికోత్సవ వేడుకలు సాంస్కృతీ సంప్రదాయాలతో ఉత్సాహభరితంగా ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ,అతిధిగా అతిధిగా విఘ్నేశ్వర ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మెనేజ్మెంట్ అసోసియేషన్ (ట్రస్మా)రాష్ట్ర ప్రతినిధి బీరప్పగారి గాలయ్య,లు హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వివిధ అంశాలపై విద్యార్థులు నిర్వహించిన నృత్యాలు దేశభక్తి,సాంస్కృతిక ప్రదర్శనలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రిథమ్ ఆఫ్ టాలెంట్ అనేది ఇది




ఒకరిలోని ప్రతిభ నైపుణ్యం ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే ప్రక్రియ అన్నారు.పాఠశాల డైరెక్టర్ ప్రధానోపాధ్యాయుడు పి.ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ...మీ బిడ్డను రేపటి ప్రపంచానికి సిద్ధం చేయండానికి పాఠశాల యాజమాన్యం కృషి చేస్తుందని అన్నారు.విద్యార్థులకు విద్యా బోధన చేపట్టి వారి బంగారు భవిష్యత్తుకు పునాదులు




వేస్తున్నట్లు తెలిపారు.విద్యార్థులు విద్యతోపాటు సాంస్కృతిక విభాగం,క్రీడల్లో రాణించాలని సూచించారు.విద్యార్థులకు బండారు దత్తాత్రేయ చేతులమీదుగా ప్రోత్సాకాలు ప్రశంసా పర్వతాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు రోహిత్ అవుటా సీ.హెఛ్.ప్రసన్నలక్ష్మి తదితరులు, విద్యార్థుల ప్రతిభలను ప్రశంసించారు.

# ప్రజాస్వామ్యానికి నాల్గో స్తంభం జర్నలిజం

**ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్.వి.ఎస్.ఎస్.ప్రభాకర్**

**ప్రజల సమస్యలపై ధైర్యంగా నిలబడాలి.. మీడియాకు పిలుపు**

**ఉప్పల్ అభివృద్ధిలో నిర్మాణాత్మక పాత్ర పోషించాలి..**

**ఉప్పల్ ప్రెస్ క్లబ్ నూతన కమిటీకి ఘన సన్మానం**





**ఉప్పల్,ఫిబ్రవరి14(సూర్యరేఖ)** ఉప్పల్ ప్రెస్ క్లబ్( ప్రింట్ &ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ) సభ్యులు నూతన అధ్యక్షుడు వద్దేపల్లి కిషోర్ ఆధ్వర్యంలో శనివారం ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎన్.వి.ఎస్.ఎస్.ప్రభాకర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆయన కమిటీ సభ్యులను శాలువాలతో సన్మానించి,అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ... "ప్రజాస్వామ్యంలో జర్నలిజం నాల్గో స్తంభంగా నిలుస్తుంది.ప్రజలకు నిజమైన,నిష్పక్షపాత సమాచారం అందించడం మాత్రమే కాదు, సమాజంలో జరుగుతున్న అన్యాయాలను వెలుగులోకి తీసుకురావడం కూడా మీడియా బాధ్యత,జర్నలిస్టులు ఎలాంటి ఒత్తిడులకు లోనుకాకుండా ధైర్యంగా ప్రజల తరపున నిలబడాలి" అని పేర్కొన్నారు.అలాగే ప్రజల సంక్షేమం,అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించడంలో మీడియా కీలక పాత్ర పోషించాలని తెలిపారు.ఉప్పల్ ప్రాంత అభివృద్ధికి సంబంధించిన అంశాల్లో మీడియా ప్రతినిధులు నిర్మాణాత్మక సూచనలు చేయాలని కోరారు. ఉప్పల్ ప్రెస్ క్లబ్ సభ్యులు చేపట్టే సేవా కార్యక్రమాలకు తన పూర్తి మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమం క్లబ్ అధ్యక్షుడు మరియు సభ్యుల సమక్షంలో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో రామంత పూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా,మేడ్చల్ జిల్లా ఓబీసీ రేపు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల ద్వారా నాయకత్వ లక్షణాలు





**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల,ఫిబ్రవరి14(సూర్యరేఖ)** క్రీడల ద్వారా నాయకత్వ లక్షణాలు అలవాడతాయని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ మైదానంలో కొనసాగుతున్న సిఎం కప్ 2025 పోటీలకు జిల్లా యువజన క్రీడా సేవల అధికారి గుర్రాల హనుమంతరెడ్డి,జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి అధికారులు, క్రీడాకారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. గ్రామీణ స్థాయి నుండి యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యతను వెలికి తీసేందుకు ప్రభుత్వం సిఎంకప్ క్రీడా పోటీలను నిర్వహిస్తుందని తెలిపారు.క్రీడల ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం కలుగుతుందని,క్రీడలతో ప్రశాంతత అలవాటు అవుతుందని తెలిపారు. నాయకత్వ లక్షణాలతో టీంవర్క్ ప్రాధాన్యత తెలుస్తుందని కలిసి పని చేయడంతో ఏదైనా సాధించవచ్చు తెలిపారు.క్రీడలలో గెలుపు, ఓటములు సామాన్యమని,క్రీడా స్ఫూర్తితో ఆటలలో పాల్గొనాలని తెలిపారు.ఒకసారి ప్రయత్నించి రాలేదు అని నిరుత్సాహపడకుండా సాధించే వరకు ఫలితం ఆశించకుండా ప్రయత్నిస్తూనే ఉండాలని తెలిపారు. సి.ఎం. పోటీలలో భాగంగా గ్రామీణ, మండల, నియోజకవర్గస్థాయి స్థాయి పోటీలను పూర్తి చేసుకుని జిల్లా స్థాయి పోటీలను నిర్వహించడం జరుగుతుందని,ఈ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి ఆటల పోటీలలో పాల్గొంటారని తెలిపారు.ఈ పోటీలకు జిల్లాలోని మంచిర్యాల,చెన్నూర్,బెల్లంపల్లి నియోజకవర్గాల నుండి దాదాపు 400 మంది క్రీడాకారులు హాజరయ్యారని అథ్లెటిక్స్ బాస్కెట్బాల్ జిమ్నాస్టిక్స్, రూలర్ స్కేటింగ్ స్విమ్మింగ్ రెజ్లింగ్,సైక్లింగ్ క్రీడాంశాలలో పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఎన్నికల సమయంలో సిబ్బంది సహకారం తక్కువగా ఉన్నప్పటికీ జిల్లాలో క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించడం అభినందనీయమని తెలిపారు.ఒలంపిక్స్ లో తెలంగాణ రాష్ట్రం నుండి పాల్గొని పథకాలు సాధించాలని ఆకాంక్షించారు. క్రీడల కోటాలో ఉద్యోగ అవకాశాలు కూడా సాధించవచ్చు అని,క్రీడాకారులు ఏకాగ్రతతో శిక్షణ పొంది క్రీడలలో రాణించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,వివిధ క్రీడ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## మహాశివరాత్రి సందర్భంగా కిటకిటలాడిన పండ్ల దుకాణాలు..



నిజాంపేట,ఫిబ్రవరి14(సూర్యరేఖ) మహా శివరాత్రి పండుగ ఉపవాస దీక్షల సందర్భంగా నిజాంపేట మండల కేంద్రంలో పండ్ల దుకాణాలు కిటకిటలాడాయి.డజన్ అరటి పండ్లురూ.100, కర్బుజా రూ.50,100 కు 4 యాపిల్స్ ను విక్రయిస్తున్నారు.శివరాత్రి పర్వదిన ఉదయాన్నే లేచి స్నానాలను ఆచరించి శివనామ స్మరణతో ఉపవాస దీక్షలు చేపట్టి సాయంకాల సమయంలో భక్తులు ఉపవాసాన్ని పండ్లతో వివరించుకుంటారు.ఈ పండ్లను కొనడానికి గ్రామ ప్రజలే కాకుండా చుట్టుముట్టు గ్రామ ప్రజలు వచ్చి తీసుకెళ్తుంటారని గత సంవత్సరం విక్రయించిన ధరకే పండ్లను విక్రయిస్తున్నామన్నారు.ఈ సంవత్సరం కూడా అమ్మకాలు బాగా ఉంటాయని ఆశిస్తున్నామన్నారు.

## నందగోకుల్ లో సీసీ కెమెరాల ఏర్పాటు..



**నిజాంపేట,ఫిబ్రవరి14(సూర్యరేఖ)** మండల పరిధిలోని నందగోకుల్ గ్రామంలో శనివారం గ్రామ నిధులలో భాగంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని గ్రామ సర్పంచ్ భాను ప్రకాష్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సీసీ కెమెరాల ద్వారా దొంగతనాల నివారణకు, అసాంఘిక కార్యక్రమాలను అరికట్టడానికి వీలుగా గ్రామ నిధుల నుండి మూడు సీసీ కెమెరాలను సుమారు రూ.60 వేలతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు.నిఘా నేత్రాల ద్వారా అసాంఘిక కార్యక్రమాలు,దొంగతనాలు వంటి వాటిని అరికట్టవచ్చని గ్రామస్తుల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధికి తోడ్పడతాం అన్నారు.ఈ కార్యక్రమం లో కొమ్మిడీ భూపతి రెడ్డి,మ్యాదరి నర్సింలు,పోశెట్టి,పిట్ల రమేష్,వడ్ల యాదగిరి,బోయినీ బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి ముస్తాబైన రామలింగేశ్వర స్వామి దేవాలయం..

**దర్శనానికి విచ్చేసే భక్తులకు ఏర్పాట్లు చేసిన ఆలయ చైర్మన్ ధాత్రిక రాధాకృష్ణమూర్తి**



**మేడ్చల్,ఫిబ్రవరి14(సూర్యరేఖ)** మేడ్చల్ పట్టణంలో అతి పురాతనమైన శివాలయం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీదాక్షాయిని సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని అంగరంగ వైభవంగా ముస్తాబు చేసినట్లు ఆలయ చైర్మన్ ధాత్రిక రాధాకృష్ణమూర్తి తెలిపారు.ఈ సందర్భంగా రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ...మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేకమైన పూజలు అభిషేకాలు,అర్చనలు నిర్వహిస్తారు.ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో విచ్చేస్తున్న భక్తులకు కావలసిన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు ఆలయ చైర్మన్ ధాత్రిక రాధాకృష్ణ తెలిపారు.కావున భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో దేవాలయ ఈవో కృష్ణమా చారి భక్తులు బాలాజీ,శ్రీనివాసమూర్తి,దాత్రిక లక్ష్మణ్, శ్రీనివాసచారి కనకాల నర్సింగ్,ఆకాష్,అంకిత్, జలంధర్ రెడ్డి,కార్తీక్, ఆర్యన్ దశరథ్, సంతోష్ చారిలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కృషి చేస్తున్నారని చైర్మన్ తెలిపారు.

## ఎన్నికల కౌంటింగ్ హాల్ వద్ద రాయికల్ 10వ వార్డు గంగ లక్ష్మిని తన కుమారుడు పాత్రికేయుడు మచ్చ స్వామి పాదాభివందనం..



**రాయికల్,ఫిబ్రవరి14(సూర్యరేఖ)** జగిత్యాల జిల్లా రాయికల్ మున్సిపల్ ఎన్నికలలో పదో వార్డులో గెలిచిన 70 ఏళ్ల మచ్చ గంగలక్ష్మి కాంగ్రెస్ పార్టీ నుంచి 223ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.తన సమీప అభ్యర్థి బిజెపి పార్టీకి చెందిన ఆడెపు ప్రశాంతి ఓటమిపాలైంది. మచ్చ గంగలక్ష్మికి 488 ఓట్లు రాగ,తన సమీప అభ్యర్థి బిజెపి 265 ఓట్లు వచ్చాయి.గంగ లక్ష్మి 223 ఓట్లతో విజయం సాధించాడముతో తన ఆనందాన్ని ఆపోక్క ఆమె గెలుపు పట్ల తన కుమారుడు పాత్రికే యుడు మచ్చ శేఖర్ తన తల్లి పాదాలకు నమస్కరించడం కౌంటింగ్ హాల్ ముందర ప్రజలు ఆశ్చర్యంగా చూడడం ఒక విశేషం!!

# నల్ల చెరువు తరహాలో నాచారం చెరువు అభివృద్ధి..!

**చిలుకానల్ల చెరువు తరహాలో నాచారం చెరువు అభివృద్ధి..!**

**రూ.30కోట్ల నిధులు మంజూరు..సీఎం రేవంత్ రెడ్డికి పాలాభిషేకం చేసిన చిలుకానగర్ కాంగ్రెస్ శ్రేణులు**

**సీఎం రేవంత్ రెడ్డి,ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి,లకు ప్రత్యేక ధన్యవాదాలు..**

**చిలుకానగర్ డివిజన్ ఇంచార్జి అకిటి ఆగంరెడ్డి**





**ఉప్పల్,ఫిబ్రవరి14(సూర్యరేఖ)** ఉప్పల్ నల్ల చెరువు తరహాలోనే నాచారం హెచ్ఎంటీ నగర్ చెరువును అభివృద్ధి చేయనున్నట్లు చిలుకానగర్ బీరప్పగడ్డ డివిజన్ల కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు.ఇప్పటికే ఇందుకు సంబంధించి రూ.30 కోట్ల నిధులు కూడా మంజూరు అయినట్లుగా చెప్పారు.ఈ నిధులతో చెరువు సుందరీకరణ పనులను చేపట్టనున్నట్లుగా తెలిపారు. నాచారం హెచ్ఎంటీ నగర్ చెరువు అభివృద్ధికి రూ.30 కోట్ల నిధులను మంజూరు చేయించిన సీఎం రేవంత్ రెడ్డి,ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి,లకు ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి శనివారం కాలనీవాసులతో కలిసి కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. మిఠాయి పంపిణీ చేశారు. త్వరలోనే నాచారం ఎర్రకుంట చెరువు, రామంతాపూర్ లోని చిన్న పెద్ద చెరువులను,కాప్రా చెరువును సైతం అభివృద్ధి సుందరీకరణ చేయనున్నట్లుగా ఈ సందర్భంగా వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో చిలుకంగర్ డివిజన్ అధ్యక్షుడు రాజేష్ ముదిరాజ్,సీనియర్ నాయకులు కొంపల్లి బాలరాజ్ నల్లవెల్లి మహేందర్ సందీప్ భూషణ్ అమర్ మంచాల రఘు గండికోట గణేష్ శంకర్ శ్రీరాములు జగదీష్ గీత అంజయ్య, జంగయ్య,ఫహీమ్ రాధాకృష్ణ సత్యం సోనుగౌడ్, లడ్డు డేవిడ్ పిట్టలసాయిలు కిరణ్,సోనా జైనబ్ బేగం,రిజ్వానా బేగం అరిఫా బేగం,షహీన్ బేగం సుల్తాన్ బేగం సబియా తదితరులు పాల్గొన్నారు.


# జియాగూడ కృష్ణవేణి పాఠశాల యజమాన్యంపై విద్యాశాఖ తీరు తాంబూలాలిచ్చాం

**తన్నుకు చావండి..అన్నా సమేతలా ఉంది..**

**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి14(సూర్యరేఖ)** జియాగూడ జోషిగల్లిలోని కృష్ణవేణి టాలెంట్ హైస్కూల్ లో 5వ తరగతి చదివే విద్యార్థిని తోటి విద్యార్థిపై దాడి చేసి తల పగలగొట్టిన సంఘటనలో విద్యాశాఖ తీరు తాంబూలాలిచ్చాం తన్నుకు చావండి అన్నా సమేతలా ఉందని పాఠశాలకు అనుమతి లిచ్చాము,తాపీగా సమాధానం ఇవ్వండి అన్నచందం ఉంది. "సూర్యరేఖ" ప్రతినిధి విద్యాశాఖ అధికారిణిని సంఘటనపై ఏమి చర్యలు తీసుకొన్నారని వివరణ కోరగా ఘటనపై పాఠశాల యాజమాన్యానికి నోటీస్ ఇచ్చాము వారి సమాధానం కోసం వేచి చూస్తున్నాం అనే ధోరణిలో నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు. పాఠశాల యాజమాన్యానికి ఇచ్చిన నోటీస్ లోని సారాంశం.. జియగూడలోని జోషిగల్లిలో ఉన్న కృష్ణవేణి పాఠశాల కరస్పాండెంట్ యాజమాన్యంపై పర్యవేక్షణ లేకపోవడం మరియు పాఠశాలకు




వచ్చిన పిల్లలలో బాధ్యతారహితంగా వ్యవహరించినందుకు ఎందుకు చర్యలు తీసుకోకూడదో వివరణ ఇవ్వాలని ఆదేశించబడింది.ఈ ఉత్తర్వులు అందిన తేదీ నుండి 3రోజులలోపు కరస్పాండెంట్ యొక్క వివరణను కింద సంతకం చేసిన వ్యక్తికి చేరవేయాలని,లేకుంటే అమలులో ఉన్న నిబంధనల ప్రకారం అతనిపై చర్య తీసుకోబడుతుంది.మరి ప్రాణాపాయ ఘటనలు సంభవిస్తే పాఠశాలలపై చర్యలు తీసుకోవడాని ఎంత కాలం పడుతుందో అని విద్యాశాఖ తీరుపై విశ్లేషకులు,స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం



PROCEEDINGS OF THE DISTRICT EDUCATIONAL OFFICER
HYDERABAD DISTRICT :: HYDERABAD
Present :: Smt. R. Rohini

Rc.No. Spl/A5/2025

Dated:- -02-2026.

Sub :- School Education – Hyd. Dist.– Adverse News Item published in Surya Telugu Daily, Hyderabad City Edition on 12-02-2026 with the caption "JIYAGUDA, JOSHIGALLI, KRISHNAVENI SCHOOL LO BALUDI PAI DADEE, TALAKU GAYAM" – Incident occurred in Krishnaveni School, Situated at Joshigalli, Jiyaguda, Hyderabad - Show Cause Notice - Issued – Regarding.

Ref:- Adverse News Item published in Namastey Telangana Telugu Daily, Hyderabad City Edition on 12-02-2026 with the caption "JIYAGUDA, JOSHIGALLI,KRISHNAVENI SCHOOL LO BALUDI PAI DADEE, TALAKU GAYAM".

*****

Whereas, an adverse news item with the caption "JIYAGUDA, JOSHIGALLI, KRISHNAVENI SCHOOL LO BALUDI PAI DADEE, TALAKU GAYAM" published in Surya newspaper on 12.02.2026 in Hyderabad City Edition regarding two students of class 5th fight each other in the class premises and a student named Master . Pranay Chary S/o laxmikanth Chary, met with Severe Head Injury in Krishnaveni School, Situated at Joshigalli, Jiyaguda, Hyderabad, which reflect to lack of Supervision and irresponsible by the school management among the school going children.

Therefore, the Correspondent, Krishnaveni School, situated at Joshigalli, Jiyaguda, Hyderabad is hereby instructed to submit his explanation that why action should not be initiated against the said school management for lack of Supervision and irresponsible among the school going childrens. The explanation of the Correspondent should be reached to the undersigned within (03) days from the date of receipt of this orders, failing which action will be initiated against him as per rules in force.

District Educational Officer
Hyderabad District

To
The Correspondent, krishnaveni School, Joshigalli, Jiyaguda Hyderabad.

చేస్తున్నారు.

# మహాశివరాత్రికి వెలుగు గుట్ట ఆలయం ముస్తాబు






**భక్తులకు సకల ఏర్పాట్లు..**

**ఈవో పెద్దిగారి శ్రీకాంత్**

**ఉప్పల్,ఫిబ్రవరి14(సూర్యరేఖ)** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉప్పల్ వెలుగుగుట్ట ఆలయం ముస్తాబయ్యింది విద్యుత్ దీపాల అలంకరణ,పెయింటింగ్, క్యూ లైన్స్ ఏర్పాటు చేశారు.దేవాలయ ఆవరణలో శుభ్రం చేయించారు.దేవాలయానికి వెళ్ళే రహదారులలో ప్రతేక బోర్డులు ఏర్పాటు చేశారు.గిరిప్రదక్షణ కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు.పోలీసు మున్సిపల్ కమిషనర్,ఐడిఏ కమీషనర్ అధికారులను కలిసి భక్తుల సహకారంతో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారని దేవాలయ ఈవో.పెద్దిగారి శ్రీకాంత్ తెలిపారు.శివరాత్రి మహాఉత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉప్పల్ ఇండస్ట్రియల్ ఏరియా చైర్మన్ శివకుమార్ ని ఈవో పెద్దిగారు శ్రీకాంత్ సన్మానించి అమ్మవారి స్వామివారి ప్రసాదం అందజేశారు.దేవాలయానికి జెన్ ప్యాక్ ఎన్జిఆర్ఐ నుండి వచ్చే రోడ్డు సిమెంట్ రోడ్ చేయించడానికి అలాగే పార్కింగ్ సౌకర్యం కల్పించడానికి జెన్ ప్యాక్ వద్ద హనుమాన్ టెంపుల్ ప్రక్కన సైన్ బోర్డు ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని చైర్మన్ శివకుమార్ తెలిపారు. శివరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం ఉదయం గణపతి పూజ అంకురార్పణ పంచామృత అభిషేకం,మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం,రుద్ర హోమం నిర్వహించారు. సాయంత్రం శివాలయంలో పంచామృత,అభిషేకం ఘనంగా నిర్వహించారు.ప్రతి ఒక్కరు పాల్గొని ఆ భగవంతునికి ఆశీర్వాదం తీసుకోవాలని ఈవో



కోరారు.ఈ కార్యక్రమంలో దేవాలయ ఈవో పెద్దిగారి శ్రీకాంత్,దేవాలయ ధర్మకర్త గోరిగే మల్లేష ఇండస్ట్రియల్ అసోసియేషన్ కార్యదర్శి సురేష్ విజయ్ కుమార్ మురళి రుక్మపాల్ రెడ్డి శ్రీనివాస్ మంజుల నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## పుల్వామా అమర జవాన్లకు గుడ్ గ్రామర్ స్కూల్ ఘన నివాళులు..



**రామగుండం,ఫిబ్రవరి14(సూర్యరేఖ)** పుల్వామా ఉగ్రదాడిలో అమరులైన జవాన్లను స్మరించుకుంటూ గోదావరిఖనిలోని గుడ్ గ్రామర్ స్కూల్ ఘన నివాళుల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు కలిసి అమరుల చిత్రపటాలకు పూలమాలలు అర్పించి రెండు నిమిషాల మౌనం పాటించారు.2019 ఫిబ్రవరి 14న జమ్మూకాశ్మీర్‌లోని పుల్వామా ప్రాంతంలో జరిగిన ఉగ్రదాడిలో 40మంది సీఆర్పీఎఫ్ జవాన్లు వీరమరణం పొందిన విషయం తెలిసిందే..వారి త్యాగాన్ని స్మరించుకుంటూ విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపించారు. కొంతమంది విద్యార్థులు జవాన్ల వేషధారణలో పాల్గొని దేశభక్తి నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండంట్ ఏ. సమ్మారావు మాట్లాడుతూ...దేశ రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన అమర వీరుల త్యాగం ఎప్పటికీ మరువలేనిదని పేర్కొన్నారు.దేశభక్తి ప్రతి ఒక్కరిలో ఉండాలని ఆయన అన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఓ.సమ్మిరెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులు జవాన్ల త్యాగస్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని దేశాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.అనంతరం దేశ సమగ్రత, ఐక్యత కాపాడాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## హెచ్ఎంటి నగర్ పెద్ద చెరువు సుందరీకరణకు రూ.30 కోట్లు మంజూరు చేయించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన హెచ్ఎంటినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, బీఆర్ఎస్ నేతలు,డివిజన్ ప్రముఖులు**



**ఉప్పల్,ఫిబ్రవరి14(సూర్యరేఖ)** హెచ్ఎంటినగర్ పెద్ద చెరువు సుందరీకరణ కొరకు రూ.30 కోట్లు మంజూరు చేయించిన ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డికి నాచారం డివిజన్ పురప్రముఖులు, హెచ్ఎంటినగర్ వెల్ఫేర్ సభ్యులు,బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. తొందర్లోనే చెరువులో ఉన్న నీటిని మొత్తం బయటికి పంపించి పనులు ప్రారంభిస్తామని తెలియజేశారు.రాబోయే రోజుల్లో నాచారంలో దోమల సమస్యకు పూర్తిగా నిర్మూలించనున్నట్లు తెలియజేశారు.అలాగే పటేల్ కుంటచెరువులు కూడా ఖాళీ చేసి కూడిక తీత పనులు తొందరలోనే ప్రారంభిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బారాస రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్,భూపాల్ రెడ్డి,ఎర్రం శ్రీనివాస్ రెడ్డి చంద్ర శేఖర్ జయరాజ్,రామ్ కోటేశ్వరరావు యాదగిరిరెడ్డి కిషన్ సుభాస్కర్, బాల్రెడ్డి,రామచందర్,తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సంస్థ ఆస్తులను కాపాడటంలో ఎస్&పిసి సేవలు అభినందనీయం..

**ఏరియా జిఎం ఎన్.రాధాకృష్ణా**



**మందమర్రి,ఫిబ్రవరి14(సూర్యరేఖ)** సింగరేణి సంస్థలోని గనులు కార్యాలయాలు, ఆక్రమణలు,దొంగతనాల నుంచి రక్షించి,సంస్థ ఆస్తుల విలువను కాపాడుతూ అంకితభావంతో పనిచేస్తున్న ఎస్&పిసి ఉద్యోగుల కృషి అభినందనీయమని ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణా అన్నారు. శనివారం ఏరియాలోని జిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఏరియాలోని కేకే ఓసి గని ఆవరణలో స్క్రాప్ చోరికి యత్నించిన దొంగలతో పాటు దొంగిలించబడిన వస్తువులను ఎంతో ధైర్య సాహసాలతో పట్టుకున్న సీనియర్ సెక్యూరిటీ గార్డ్ ఎస్&పిసి పెద్దపల్లి సదానందం,మొబైల్ టాస్క్ ఫోర్స్ సభ్యులను ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ అభినందించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ...ఎస్&పిసి ఉద్యోగులు విధుల పట్ల అంకితభావం,నిబద్ధత వల్లనే సింగరేణి 137ఏళ్ల చరిత్రలో దృఢంగా నిలబడిందని వారి కృషికి శుభాకాంక్షలు తెలిపారు. సింగరేణి సంస్థ ఆస్తులను కాపాడడంలో ప్రతి ఒక్కరు సదానందం,ను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సెక్యూరిటీ అధికారి రవి, జూనియర్ ఇన్స్పెక్టర్ చంద్రమౌళి,జమ్మిదార్ లక్ష్మణ్, ఇంటిలిజెంట్స్ గార్డు కే.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకోదండ రామాలయంలో కళ్యాణ వేదిక నిర్మాణం వేగవంతం

**చెన్నూర్,ఫిబ్రవరి14(సూర్యరేఖ)** భీమారం గ్రామంలోని శ్రీకోదండ రామాలయం అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా ఆలయ కమిటీ ఉపాధ్యక్షుడు దుర్గంరాజు స్వంత నిధులతో కళ్యాణ వేదిక నిర్మాణాన్ని చేపట్టారు.శ్రీరామనవమి వేడుకలు సమీపిస్తున్న నేపథ్యంలో పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి.ఇప్పటికే ఆలయ ప్రహారిగోడ నిర్మాణం కూడా ఆలయ కార్యవర్గ సభ్యులు గ్రామ ప్రజాప్రతినిధులు భక్తుల సహకారంతో కొనసాగుతున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఆలయ అభివృద్ధి కోసం దాతలు"శ్రీ కోదండ రామాలయకమిటీభీమారం" పేరిట తెరవబడిన బ్యాంకు ఖాతాకు నేరుగా విరాళాలు అందించవచ్చని కోరారు.త్వరలోనే ఆలయ ప్రాంగణంలో ఖాతా వివరాలతో కూడిన క్యూఆర్ కోడ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. శ్రీరామనవమి వేడుకల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేయడానికి కృషి చేస్తున్నట్లు కమిటీ సభ్యులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొత్తపోటు రాజేశ్వర్ రెడ్డి,కార్యవర్గ సభ్యులు బండి శ్రీరాములు, దుర్గం రాజు,కాటరపు వెంకట హరిబాబు మార్నేని లచ్చయ్య,గుండా వెంకటభూమయ్య మెండె మల్లేష్, పూసాల రుద్రశర్మ, కేశవేని సత్యనారాయణ, కొత్తపోటు రంజిత్ రెడ్డి,జర్పుల దసురునాయక్, భూపెల్లి సత్యనారాయణ పాల్గొన్నారు.



# జగిత్యాల జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్

**జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్**

**జగిత్యాల జిల్లా,ఫిబ్రవరి14(సూర్యరేఖ)** జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎస్ కెఎన్‌ఆర్ డిగ్రీ కళాశాలలో జిల్లాలోని 5మున్సిపాలటీలకు సంబంధించి మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ తీరును జనరల్ అబ్సర్వర్ జనరల్ అబ్జర్వర్ ఖర్టాడే కాళీచరణ్ సుదామారావు,జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్,జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, లు నిశితంగా పరిశీలించి ఎప్పటికప్పుడు తగు సూచనలు అందించారు.ఇందులో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజగౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ మాట్లాడుతూ...మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేయడం వల్ల కౌంటింగ్ ప్రక్రియ సాయంత్రం 6 గంటలకల్లా ప్రశాంతంగా ముగిసిందని బి. సత్యప్రసాద్ తెలిపారు.5 మున్సిపాలిటీల కౌంటింగ్ కోసం 46 టేబుల్స్,46 కౌంటింగ్ సూపర్వైజర్లు,138 కౌంటింగ్ అసిస్టెంట్లు,మరియు 46 మైక్రో అబ్సర్వర్ల ను నియమించి మొత్తంగా 3రౌండ్లలో కౌంటింగ్ ప్రక్రియను ప్రశాంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు జిల్లాలో జరిగిన మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా విజయవంతంగా నిర్వహించడంలో కృషి చేసిన ప్రజలకు స్పెషల్ ఆఫీసర్లకు,నోడల్ ఆఫీసర్లకు మున్సిపల్ కమిషనర్లకు,సంబంధిత జిల్లా అధికార యంత్రాంగానికి పోలీసు యంత్రాంగానికి ఎన్నికల్లో పాల్గొన్న సిబ్బందికి మీడియాకు మరియు ఎన్నికల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.






## పుల్వామా అమరవీరులకు ఉప్పల్ రింగ్ రోడ్డులో ఘన నివాళులు..

**ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్)**





**ఉప్పల్,ఫిబ్రవరి14(సూర్యరేఖ)** ఉప్పల్ రింగ్ రోడ్డులో పుల్వామా దాడిలో అమరులైన భారత సైనికులకు ఘన నివాళుల కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్)ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో యువత పాల్గొని దేశభక్తి భావాలతో సాగింది.కార్యక్రమంలో భాగంగా అమరవీరుల చిత్రాలకు కొవ్వొత్తులు వెలిగించి,పూల వర్షం కురిపిస్తూ నివాళులు అర్పించారు.అనంతరం "అమర జవాన్లకు జై", "భారత్ మాతాకి జై"వంటి దేశభక్తి నినాదాలతో పరిసర ప్రాంతం మార్మోగింది.ఈ సందర్భంగా ఇర్షాద్ ఖాన్(ఉప్పల్ ఖాన్) మాట్లాడుతూ...దేశ రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన సైనికుల త్యాగాలు ఎన్నటికీ మరచిపోలేనివి..వారి త్యాగాలే నేటి మన స్వేచ్ఛకు పునాది..యువత దేశభక్తిని అలవర్చుకొని,దేశ ఐక్యత కోసం కృషి చేయాలి అని అన్నారు.ఈ కార్యక్రమం యువతలో దేశ భక్తి భావాలను పెంపొందించడంలో కీలకంగా నిలిచిందని స్థానికులు అభిప్రాయపడ్డారు. అమరవీరుల కుటుంబాలకు అండగా నిలవాలన్న సందేశాన్ని ఈ నివాళుల కార్యక్రమం స్పష్టంగా తెలియజేసింది.

# ఆధిపత్య కుల ధోరణితో వ్యవహరిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

దొరల రాజ్యంలో దొరలకే కొమ్ము కాస్తున్న పోలీసు వ్యవస్థ.!

రాష్ట్రంలో అమలవుతున్న రేవంత్ రెడ్డి రాజ్యాంగం.!

బహుజన కులాలు రాజకీయంగా ఎదగకుండా రేవంత్ రెడ్డి కుట్ర.!

బీఎస్పీ కౌన్సిలర్ గూదె వెంకటేష్ కు రక్షణ కల్పించడంలో పోలీసులు విఫలం.!

బీఎస్పీ నారాయణపేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్

**ధన్వాడ ఫిబ్రవరి14(సూర్య రేఖ)** రాష్ట్రంలో బహుజన కులాలు రాజకీయంగా ఎదగకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారని బీఎస్పీ నారాయణపేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ ఆరోపించారు.శనివారం మరికల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...మేడ్చల్ జిల్లా ఆలియాబాద్ మున్సిపాలిటీలో బీఎస్పీ తరపున గెలుపొందిన బీసీ బిడ్డ గూదె వెంకటేష్ ని కాంగ్రెస్ నాయకులు బలవంతంగా తీసుకెళ్లిపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రేవంత్ రెడ్డి పాలనలో ఆధిపత్యకుల ధోరణి స్పష్టంగా కనిపిస్తోందని అందుకు నిదర్శనమే ఆలియాబాద్ ఘటన అన్నారు.కౌంటింగ్ కేంద్రం నుండి బీఎస్పీ కౌన్సిలర్ ను బలవంతంగా తీసుకెళ్తుంటే అక్కడే ఉన్న పోలీసులు అతనికి రక్షణ కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు.దొరల రాజ్యంలో దొరలకే పోలీసు వ్యవస్థ కొమ్ము కాస్తుందని మండిపడ్డారు. తెలంగాణలో భారత రాజ్యాంగం కాకుండా రేవంత్ రెడ్డి రాజ్యాంగం అమలవుతుందన్నారు. బహుజన కులాలను అణచి వేయాలని చూస్తే కాంగ్రెస్ పార్టీకి పుట్టగతులు లేకుండా చేసే బాధ్యత బీఎస్పీ తీసుకుంటుందని హెచ్చరించారు.




## రాయికల్ గుడికోటలో 15,16తేదీలలో మహాశివరాత్రి వేడుకలు..



**రాయికల్,ఫిబ్రవరి14(సూర్యరేఖ)** మహాశివరాత్రి వేడుకలను శ్రీవరసిద్ధి వినాయక స్వామి శ్రీదేవి,భూదేవి సమేత వెంకటేశ్వరస్వామి, సూర్య నారాయణస్వామి,పంచముఖ లింగేశ్వర స్వామి దేవస్థానం గుడి కోట కేశవ్ నగర్ రాయికల్లో మహాశివరాత్రి వేడుకలను జరుపుకొనుటకు సర్వం సిద్ధం చేశారు.మహాశివరాత్రి రోజున 15న గణపతి పూజ పుణ్యవచనం రక్షాబంధనము,గ్రహారాధన, స్వామివారి పంచముఖ లింగేశ్వరస్వామి అభిషేకాలు,తరువాత పంచముఖ లింగేశ్వర స్వామికి కళ్యాణం,ఓడు బియ్యం,మంగళహారతి, మంత్రపుష్పం,తీర్థ ప్రసాదములు అందజేయడం జరుగుతుందని తెలిపారు.సాయంత్రం ఏడు గంటల నుండి సాంస్కృతిక కార్యక్రమాలు,రాత్రి 11 గంటలకు లింగోద్భవ అభిషేకం అర్చన కార్యక్రమం సోమవారం స్వామివారికి అభిషేకములు నాగవెల్లి అనంతరం బలిహరణంస్వామి వారి రథోత్సవం,అన్న ప్రసాదం కార్యక్రమంలు ఉంటాయన్నారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరు గుడికోట ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మచ్చ శ్రీధర్ తెలిపారు.

## చాకరిమెట్ల శ్రీసహకార ఆంజనేయ స్వామిని సందర్శించిన ప్రముఖులు..



**శివంపేట్,ఫిబ్రవరి14(సూర్యరేఖ)**శివంపేట మండలంలోని ఆధ్యాత్మికంగా ప్రసిద్ధి చెందిన చాకరిమెట్ల సహకార ఆంజనేయస్వామిని మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసినిరెడ్డి దర్శించుకున్నారు. ఆలయ వ్యవసస్థాపక చైర్మన్ ఆంజనేయ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించచారు.ఈ సందర్భంగా ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్ మాట్లాడుతూ... ఎంతో ప్రతిష్టాత్మక గల శ్రీసహకార ఆంజనేయ స్వామిని సందర్శించుకోవడం ఎంతో ఆనందదాయకంగా ఉందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శివంపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్,ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్,సురేష్,యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి..

**విజయవంతం చేయాలని కోరిన తిరుపతి రాథోడ్.**



**శివంపేట,ఫిబ్రవరి14 (సూర్యరేఖ)** మెదక్ జిల్లా శివంపేట మండల పరిధిలోని అన్ని తండల గ్రామపంచాయతీలు తండావాసులు సర్పంచులు, ఉప సర్పంచ్లు,వార్డ్ మెంబర్లు,పెద్దలు,నాయకులు,ప్రతి ఒక్కరు సేవలాల్ మహారాజ్ 287జయంతిని పురస్కరించుకొని శివంపేట మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ నుండి తిమ్మాపూర్ సబ్ స్టేషన్ కొత్తగా సేవాలాల్ మహారాజ్ జగదంబ మాత టెంపుల్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీగా బయలుదేరడం జరుగుతుంది.కావున ప్రతి ఒక్కరు తప్పకుండా పాల్గొనాలని ఎస్టీ సెల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తిరుపతి రాథోడ్ కోరారు.

# జగిత్యాల మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తా

**మాజీమంత్రి జీవన్ రెడ్డి**



**జగిత్యాల జిల్లా,ఫిబ్రవరి14(సూర్యరేఖ)** మాజీ మంత్రి జీవన్ రెడ్డి బీఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మధ్యన నలిగిపోతున్న కాంగ్రెస్ కార్యకర్తలు నియోజకవర్గ అభివృద్ధి కొరకు నేను కాంగ్రెస్ పార్టీ నాయకత్వంతో నడుస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కలిసి పని చేస్తానని నా కార్యకర్తల శ్రేయస్సు కోరి జగిత్యాల రాయికల్ మున్సిపల్ చైర్మన్,మున్సిపల్ అభ్యర్థుల కు బీఫాంలు నా వర్గానికి చెందిన వారికి టికెట్ ఇవ్వడం జరిగింది కానీ దీన్ని జీర్ణించుకోని జీవన్ రెడ్డి నాకే మొత్తం సీట్లు కావాలని కాంగ్రెస్ అధిష్టాన వర్గం వద్ద వాదనలు చేశారు అందుకే నాకు జగిత్యాల్ రాయికల్ కలిపి 38 సీట్లు కేటాయించారని 24 సీట్లు జీవన్ రెడ్డికి కేటాయించారని కానీ జీవన్ రెడ్డి ఒప్పుకోక తన అభ్యర్థులను ఇండిపెండెంట్ గా పోటీలో దించాడు.కానీ 20 బీఫాములకు తొమ్మిది సీట్లు ఇండిపెండెంట్గా,తొమ్మిది సీట్లు,సంజయ్ కుమార్ ఇచ్చిన 30 సీట్లలో పోటీ చేస్తే14 సీట్లు సంజయ్ కుమార్ వర్గానికి చెందిన ముగ్గురు ఇండిపెండెంట్లు గా గెలుపొందారు దీన్నిబట్టి చూస్తే 18 సీట్లతో జీవన్ రెడ్డి ముందు ఉండగా 17 సీట్లతో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వెనుకబడ్డాడు.ఈ సందర్భంగా జీవన్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...మొత్తం జగిత్యాల రాయికల్ మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం చేకూరే వాళ్ళు, అతనికి నమ్మిన బంట్లు అయిన రాయికల్ మాజీ చైర్మన్ మోర హనుమాన్లు,వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి,అతని తమ్ముని కొడుకు మోర ధీరజ్ రామ్మూర్తి ఓటమి పాలయ్యారు.9 సీట్లకు బి ఫామ్లు ఇవ్వగా ఒక సీటు మాత్రమే పెండల గంగాధర్ గెలిచాడు అని ఆయన విమర్శించారు ఏది ఏమైనా జగిత్యాల మున్సిపల్ పై కాంగ్రెస్ జెండ ఎగురావేస్తాం..

# భక్తుల కొంగు బంగారం కొత్తపేట నాగాలయం







**జగిత్యాల జిల్లా,ఫిబ్రవరి14(సూర్యరేఖ)** కోరిన కోరికలు తీర్చే కొత్తపేట నాగన్న నీకు కోటి దండా లు..శతకోటి దండాలు..అంటూ నిత్యం వందలాది భక్తజనులు సందర్శించి ధూప దీప నైవేద్యాలతో అర్చించే జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కొత్తపేట గ్రామ శ్రీరాజ రాజేశ్వర నాగాలయం మహా శివరాత్రి ఉత్సవాలకు మస్తాబైంది. దేవాలయ చరిత్ర ఈ దేవాలయం వెలిసిన తీరు కు స్థానికులు తెలుపుతున్న వివరాలు ఇలా ఉన్నా యి...ముప్పై రెండు సంవత్సరాల క్రితం స్వస్తిశ్రీ శ్రీముఖ నామ సంవత్సరం మార్గశిర శుద్ధ సప్తమి 20డిసెంబర్ 1993 సోమవారం మల్లాపూర్ మండలం వేంపల్లి గ్రామానికి చెందిన ఒక గిరిజన వ్యక్తి ఆదారి గుండా వేంపెల్లికి వెళ్తుండగా దారిక డ్డంగా పెద్దదైనా ఒక"నాగసర్పం" నిలిచినదట చాలాసేపు అతనికి అడ్డుగా నిలిచిన ఆ సర్పం పూజలు చేస్తానని ఆ వ్యక్తి వేడుకోగానే ప్రస్తుతం గర్భాలయంగా ఉన్న పుట్టలోకి వెళ్ళినదట..ఆ రోజు నుంచి ఆదారిలోనే వెళ్లే మూటపెల్లి కొత్తపేట, వేంపల్లి వేంకట్రావుపేట తదితర గ్రామాలకు చెందిన పలువురికి నాగ సర్పములు దర్శనమిచ్చి వారు పూజలు చేస్తామని మొక్కగానే పుట్టలోకి వెళ్లాయట ఆయా గ్రామస్థులు ఈ విషయాన్ని తమ పురోహితులకు పూజారులకు వివరించారట. కొత్తపేట గ్రామం అనువంశిక పురోహితులు చెరుకు రాజేశ్వర శర్మ గ్రామస్తులతో కలిసి పుట్ట దగ్గరకు వెళ్ళి పరిశీలించి ఆ ప్రాంతం విశేష ప్రాధాన్యత కలదిగా గుర్తించి విషయాన్ని ఊరిపెద్దలకు,యువకులకు తెలిపారు.దాంతో కొత్తపేట గ్రామానికి చెందిన పలువురు యువకులు చకచకా పందిరి వేసి ప్రాంతాన్ని పరిశుభ్రం చేసి పూజలకు అవసరమైన వస్తు సామగ్రి సమకూర్చారట,స్వస్తిశ్రీ శ్రీముఖ నామ సంవత్సర మార్గశిర శుద్ధ చతుర్థశి ఇరవై ఏడు డిసెంబర్ 1993 సోమవారం కొత్తపేట గ్రామస్థులంతా సమైక్యంగా కదిలి పురోహితులు చెరుకు సాంబయ్య శర్మ చెరుకు రాజేశ్వరశర్మ సూచనల మేరకు ఆ పుట్టకు పెద్ద ఎత్తున పూజా కార్యక్రమం నిర్వహించారు.ఆ రోజు నుండి దాదాపు మరో రెండు వారాల పాటు ఈ ప్రాంతాలకువెళ్లిన ప్రజలపై సువాసనతో కూడిన పాల చినుకులు చిరు జల్లుల మాదిరిగా కురిసాయట..పూజలు చేసిన పలువురికి వారు కోరుకున్న కోరికలు మొక్కిన మొక్కులు సత్వరమే నెరవేరినాయట.బాధలు తొలిగాయట,క్రమేపి భక్తుల రద్దీ ఎక్కువ కావడంతో కొత్తపేట గ్రామా నికి చెందిన ప్రజలంతా కలిసి శ్రమదానంతో ఆ ప్రాంతంలోని ముళ్ల పొదలను తొలగించి దారి అంతా చదును చేసి రాకపోకలకు అనువుగా తయారు చేశారు అదే సమయంలో కాకతీయుల కాలం నాటిగా భావించబడుతున్న కొన్ని శిలావిగ్రహాలు ఆ ప్రాంతంలో బయల్పడినాయి. దాంతో చుట్టుపక్కల మండలాలకు చెందిన వేలాది మంది భక్తులు ఈ క్షేత్రాన్ని సందర్శించుటకు విరివిరివిగా రాసాగారు ఈ వింతను స్థానిక రెవెన్యూ సిబ్బంది పురావస్తుశాఖ వారికి తెలపడంతో వారువచ్చి స్థలాన్ని విగ్రహాలను పరిశీలించి పానవట్టంపై పాదాలు ఉన్న శివలింగ విగ్రహాన్ని అపూర్వ మైనదిగా పేర్కొన్నారు.ఆనాటి బుగ్గారం శాసనసభ్యులు జువ్వాడి రత్నాకర్రావు ప్రోద్బలంతో 1994 జనవరి 20న ఆనాటి రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కె.జానారెడ్డి,జిల్లా కలెక్టర్ సిబిఎస్ వెంకటరమణ తదితర ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు ఈ దేవాలయాన్ని సందర్శించి దేవాలయ అభివృద్ధికి యథోచితంగా కృషి చేశారు.1994 మార్చి నెలలో ఈ దేవాలయం దేవాదాయశాఖ నిర్వహణలోకి వెళ్లింది.ప్రజల విరాళాలు భక్తుల కానుకల ద్వారా ఆలయానికి సమకూరిన నిధులతో చకచక దేవాలయం మంటపం గర్భగుడి నిర్మాణాలు జరిగాయి.1994 జూలై ఆరున ఆనాటి రాష్ట్ర శాసనసభ స్పీకర్ డి.శ్రీపాదరావు ఆలయానికి ప్రారంభోత్సవం చేశారు.అటు ప్రజలు కృషి ఇటు ప్రజాప్రతినిధుల సహకారం ప్రభుత్వాధికారులు తోడ్పాటుతో ఆలయం అభివృద్ధి పథంలో పయనిస్తూ భక్తుల పాలిటి కల్ప వృక్షమైంది.ఈ ఆలయానికి దాదాపు ఐదు కిలోమీటర్ల దూరంలో మల్లాపూర్ మండలం వివి రావుపేట్ గ్రామం,చివర పవిత్ర గోదావరి నది ఏడు పాయలుగా చీలి ప్రవహించడం పెద్దవాగు గోదావరి నదులు సంగమించే ప్రాంతం కావడంతో ఈ ఆలయం క్షేత్ర ప్రాధాన్యతతో పాటు తీర్థ ప్రాధాన్యతలు పొందినది.ఆలయ పరిసరాల్లో భక్తులు ఇచ్చిన విరాళాలతో నిర్మాణం జరుపుకున్న మల్లన్న ఆలయం,బద్దిపోచమ్మ ఆలయం గంగాగౌరీ ఆలయం, సీతారామచంద్ర వాల్మీకి ఆలయం,మూటపెల్లి గ్రామస్తులతో నిర్మిత మైన శ్రీవేంకటేశ్వర ఆలయం తదితర ఉపఆలయాల సముదాయంతో కమనీయ పుణ్యక్షేత్రంగా మారింది.ఈ దేవాలయంలో ఐదు సోమవారాలు పాటు దీక్ష వహించి పూజలు నిర్వహించే వారి కోరికలు తప్పకుండా తీరుతాయని ప్రజల విశ్వాసం..భక్తులు ఈ ఆలయం ప్రాంగణంలోని వల్లుబండ పట్టుకుని భగవంతుని అనుగ్రహం పొంది భయాన్ని తోలిగించుకుంటారని,ప్రతీతి ఆలయంలో సాయంత్రం హారతి వేళ తైలాన్ని తీసుకుని శరీరానికి మర్దన చేసుకుంటే వివిధ రకాల నొప్పులు తగ్గుతాయని ప్రజలు విశ్వసిస్తారు.ప్రతియేటా స్థానిక యాదవులు మల్లన్న బోనాలు తీస్తూ గొర్రెలు,మేకలు, ఆవులు,గేదేలు తదితర పశువులను కాపాడమని వేడుకుంటారు.కోడెలను కట్టివేయడం బెల్లం పంచిపెట్టడం హోమాలు నిర్వహించడం తదితర పూజలు చేయడం వల్ల భక్తులు తమ బాధలను పోగొట్టుకున్నారని పలువురు విశ్వసిస్తారు.

ఈ ఆలయంలో ప్రతి ఏటా మహాశివరాత్రి ఉత్సవం దేవాలయ వార్షికోత్సవ వేడుకలు,దసరా నవరాత్రోత్సవాలు వైభవంగా నిర్వహిస్తామని,ప్రతి సోమవారం ప్రత్యేక పూజలు అభిషేకాలు జరుగుతాయని ఆలయ అర్చకులు చెరుకు రాజేశ్వర శర్మ తెలిపారు.ప్రస్తుతం ఆలయ ఈవో విక్రమ్,ఆలయ కమిటీ చైర్మెన్ దానవేని రాము, ఆలయ కమిటీ సభ్యులు వెంకట్,సత్తన్న, సత్యనారాయణ,ముత్యం,కొత్తపేట సర్పంచ్ రాజగంగు-అంజయ్య,ఒడ్డెర కాలనీ సర్పంచ్ చంద్రశేఖర్,మూట పెల్లి సర్పంచ్ సంగెం కీర్తనరమేష్ల సహకారంతో భక్తుల ద్వారా విరాళాలు సేకరించి శివరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుపుతున్నారు.భక్తులిచ్చిన కానుకలు గ్రామస్తుల సహకారం దేవాలయ సిబ్బంది అందిస్తున్న. ప్రోత్సాహంతో ఈ ఆలయం అభివృద్ధి పథంలో పయనిస్తూ ప్రముఖ పుణ్య క్షేత్రంగా విలసిల్లుతోంది.మహాశివరాత్రి జాతర పూజలు ఈ ఆలయంలో మహాశివరాత్రి జాతర ఈ నెల15వ తేదీ నుంచి 17వ తేదీ వరకు వైభవంగా జరుగుతాయి.15వ తేదీన ఉదయం అభిషేకాలు సాయంత్రం కళ్యాణము,రాత్రి జాగరణ,లింగోద్భవ పూజలు జరుగుతాయి. రథోత్సవం అన్నప్రసాద వితరణ ఉంటుంది.ఉత్సవ నిర్వహణ కమిటీ గ్రామ సర్పంచ్,ఎంపీటీసీ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి చేశారు.రాయికల్ మల్లాపూర్ కోరుట్ల జగిత్యాల నుండి ఆర్టీసీ బస్సుల ద్వారా రవాణా సౌకర్యం అందుబాటులో ఉన్నాయి.చలువ పందిళ్ళు,మంచినీటివసతి వైద్యసదుపాయం కల్పించారు.రాయికల్ యస్ఐ సుధీర్ రావు ఆధ్వర్యంలో పటిష్టమైన పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## బిజెపి పార్టీ నుండి ఇద్దరి సస్పెన్షన్..

**పార్టీకి వ్యతిరేకంగా పాల్పడినట్లు ఆరోపణలు..**
**సస్పెండ్ చేసిన పట్టణ పార్టీ అధ్యక్షుడు అవినాష్ రెడ్డి..**




భారతీయ జనతా పార్టీ
BHARATIYA JANATA PARTY
RAMAYAMPET MUNICIPALITY, MEDAK DIST. PIN- 502101
SHEELAM AVINASH REDDY
RAMAYAMPET TOWN PRESIDENT
CONTACT: 9490307785
DATE: 14/02/2026

**రామాయంపేట,ఫిబ్రవరి14 (సూర్యరేఖ)** రామాయంపేట్ మున్సిపాలిటీ ఎన్నికల్లో బిజెపి పార్టీకి విరుద్ధంగా పనిచేసినందుకు గాను, సోషల్ మీడియా వేదికగా భారతీయ జనతా పార్టీ గురించి అసత్య ప్రచారం చేసినందుకు క్రమశిక్షణ చర్యల కింద 9వ వార్డుకు సంబంధించిన బూత్ అధ్యక్షుడు దేవుని నర్సింలు అలియాస్ నాంపల్లిని 2వవార్డ్ కు సంబంధించిన బూత్ అధ్యక్షుడు గొల్లిపర్తి బూత్ అధ్యక్షుడు రొయ్యల వినయ్ని పార్టీ నుంచి సస్పెండ్ చేయడం జరిగిందని పార్టీ పట్టణ అధ్యక్షుడు అవినాష్రెడ్డి శనివారం విలేకరులతో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సస్పెన్షన్ తక్షణమే అమలు చేయడం జరుగుతుందన్నారు. భారతీయ జనతా పార్టీకి విరుద్ధంగా ఎటువంటి కార్యకలాపాలు చేసిన ఉపేక్షించేది లేదని తక్షణమే కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలపడం జరిగింది. పార్టీలో ఉంటూ పార్టీ వ్యతిరేక విధానాలకు పాల్పడిన, పార్టీకి చెడ్డ పేరు వచ్చే విధంగా ఎలాంటి పనులు చేసిన ఉపేక్షించేది లేదని హెచ్చరించారు మున్సిపల్ ఎన్నికల్లో పార్టీకి వ్యతిరేకంగా పాల్పడడం, ప్రతిపక్షల వైపు మొగ్గు చూపడం వంటి ఆరోపణలపై వచ్చిన దానికి స్పందించి సస్పెండ్ చేసినట్లు తెలిపారు.

## పదవ వార్డులో మాధవికి పట్టం కట్టిన ఓటర్లు..

**ఓవైపు పార్టీ,మరోవైపు సొంత మేనిఫెస్టో..**
**ప్రజలకు మేలు చేసే మేనిఫెస్టో అంటూ ప్రశంసలు..**
**బీఆర్ఎస్ పార్టీ నుండి కూడా బలమైన సపోర్ట్..**



**రామాయంపేట,ఫిబ్రవరి14 (సూర్యరేఖ)** రామాయంపేట మున్సిపాలిటీ పదవ వార్డు కౌన్సిలర్ గా మద్దెల మాధవి రమేష్ పోటీచేసి గెలుపొందడం జరిగింది.బిఆర్ఎస్ పార్టీ నుండి మాధవి పోటీ చేయడం జరిగింది.అలాగే వార్డులో సొంత మెను పెస్టో చాలామందిని ఓటర్లను ఆకర్షించే విధంగా చేయడం జరిగింది.వాటిలో ఆడపిల్ల పుడితే రూ.5 వేలునగదు,ఆడపిల్లల వివాహా నికి రూ.5వేలు నగదు అందజేయ డం బట్టలు అందజేత,ఎవరైనా మరణించితే ఆర్థిక సహాయం సొంత డబ్బులు ఖర్చు పెట్టి డ్రైనేజీ నీటి కొరత,ఇతర సమస్యలు తీరుస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా మాధవి భర్త రమేష్ వార్డు ప్రజలతో పాటు పట్టణంలో అందరితో ఎంతో కలుపుగోలుగా ఉండడం ఆమెకు కలిసి వచ్చింది.రమేష్ పట్ల మొదటి నుండి మంచి సదాభిప్రాయం ఉండడం,బిఆర్ఎస్ పార్టీ మాధవిని బలపరచడం రెండు కలిసి కౌన్సిలర్ గా విజయాన్ని అందుకుంది.ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా తప్పని కచ్చితంగా అన్ని అమలు చేస్తానని మాధవి అంటున్నారు.

## ప్రముఖ సంఘ సేవకులు పబ్బ మహేష్ గుప్తకు జన్మదిన వేడుకలు..



**శివంపేట,ఫిబ్రవరి14 (సూర్యరేఖ)** శివంపేట మండల ఆపద్బాంధవుడు సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా జన్మదినం సందర్భంగా పబ్బ మహేష్ గుప్తా యువసేన ఆధ్వర్యంలో శ్రీభగలాముఖి శక్తిపీఠం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని అనంతరం ఉమామహేశ్వర స్వామి దేవాలయంలో హోమం మరియు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని అనంతరం,శివంపేట గ్రామ దేవత దుర్గామాత దేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమంలో శివంపేట మండల తాజా మాజీ జెడ్పిటిసి ప బ్బ మహేష్ గుప్తా హాజరవుతున్నారు.ఈ సందర్భంగా పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు మాట్లాడుతూ...అపర భగీరథుడు,స్నేహశీలి నీరడంబరలు,అన్నా అంటే నేనున్నా అని పలికే మంచి మనిషి నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ వారి అవసరాలను తెలుసుకొని సహాయ సహకారాలను అందిస్తున్న మన మన ప్రియతమ నాయకులు పబ్బ మహేష్ గుప్తా ఉమామహేశ్వర స్వామి ఆశీర్వాదంతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా ఆ దేవుని కోరుకుంటున్నాము అని పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు తెలిపారు.

# బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బాటనీ ఇంగ్లీష్, తెలుగు,కామర్స్,కంప్యూటర్,జువాలజీ సబ్జెక్టుల్లో ఖాళీలు

**ఈనెల 18వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలి..**
**ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్**

**బెల్లంపల్లి,ఫిబ్రవరి14(సూర్యరేఖ)** బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న బాటనీ ఇంగ్లీష్,తెలుగు,కామర్స్,కంప్యూటర్, జువాలజీ గెస్ట్ లెక్చరర్ పోస్టులలో ఆంగ్ల మాధ్యమంలో బోధించుటకు అర్హులైన అభ్యర్థులు ఈనెల 18వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. సంబంధిత సబ్జెక్టులో పీజీలో 55 శాతం మార్కులతో పాటు(ఎస్సీ,ఎస్టీలకు 50శాతం)పీహెచ్డీ అర్హత కలిగిన వారికి ప్రథమ ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. పీహెచ్డీ లేనిపక్షంలో నెట్ అర్హత కలవారికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. నెట్ తర్వాత స్లెట్ లేదా సెట్ అర్హత గల వారిని తీసుకుంటామని స్పష్టం చేశారు.పై అర్హతలు అభ్యర్థులు లేని పక్షంలో సంబంధిత సబ్జెక్టులో పీజీ చేసిన వారిని పరిగణలోకి తీసుకుంటామని చెప్పారు.డిగ్రీ స్థాయిలో బోధన అనుభవానికి ప్రాధాన్యం ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో బోధించవలసి ఉంటుందని స్పష్టం చేశారు. ఎంపికైన వారికి ఒక్కో పీరియడ్ కు 390 రూపాయల చొప్పున రోజుకు గరిష్టంగా 4 పీరియడ్లను ఇవ్వడం జరుగుతుందని, గరిష్టంగా నెలకు 72 పీరియడ్లకు గాను 28,080 రూపాయల రెమ్యూనరేషన్ లభిస్తుందని వివరించారు.ఇంటర్వ్యూలు మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల జిల్లా ఐడి కళాశాలలో నిర్వహించడం జరుగుతుంది ఇంటర్వ్యూ నిర్వహించే తేదీ సమయం సమాచారం మీకు ప్రత్యక్షంగా ఫోన్ ద్వారా మరియు మెసేజ్ వాట్సాప్ ద్వారా తెలియజేయడం జరుగుతుందని ప్రిన్సిపాల్ తెలియజేశారు

**దరఖాస్తుకు సర్టిఫికెట్లు జతచేయండి.**

గెస్ట్ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలనుకునే అభ్యర్థులు 1వ తరగతి నుంచి డిగ్రీ వరకు బోనఫైడ్ అండ్ కండక్ట్ సర్టిఫికెట్లతోపాటు టెన్త్,ఇంటర్,డిగ్రీ, పీజీ,పిహెచ్డి నెట్,సెట్ తదితర ధ్రువీకరణ పత్రాల జిరాక్స్ లతోపాటు ఆధార్ కార్డు,లోకల్ సర్టిఫికెట్ జిరాక్స్




ప్రతులను దరఖాస్తుతో పాటు జత చేయాలని ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. ఇట్టి దరఖాస్తులను బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని కార్యాలయంలో ఈనెల 18వ తేదీ బుధవారం సాయంత్రం 4 గంటలలోపు అందజేయాలని సూచించారు.వివరాలకు సందేహాలకు 9959269975 ఫోన్ నెంబర్ లో సంప్రదించాలని తెలిపారు

# క్రైస్తవ ధర్మ ప్రచార పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఘనంగా వాలెంటైన్ డే వేడుకలు

**కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన ప్రతినిధులు**

**హైదరాబాద్,ఫిబ్రవరి14(సూర్యరేఖ)** క్రైస్తవ ధర్మ ప్రచార పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఘనంగా వాలెంటైన్స్ డే కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం హిందూ మతోన్మాద శక్తులకు బయపడి నగరంలో పార్కులకు తాళాలు వేయడాన్ని నిరసిస్తూ విశ్వహిందూ పరిషత్ బత్తాయిలకు కౌంటర్ గా బత్తాయి పండు తొక్కలను వలిచి నిరసన తెలిపారు. విశ్వహిందూ పరిషత్,భజరంగ్ దళ్,ఆర్ఎస్ఎస్ మనువాదులు వాలెంటైన్స్ డే ప్రేమికుల రోజు సిటీ, రాష్ట్ర వ్యాప్తంగా పలు మున్సిపల్ పార్కులకు తాళాలు వేసి సందర్శకులకు,తాజా మాజీ ప్రేమికులకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగించడం రాజ్యాంగ పౌరహక్కులను మానవహక్కులను ఉల్లంఘన చేయడం సమానమని పేర్కొన్నారు.కేవలం ఫిబ్రవరి 14మాత్రమే పార్కులకు,షాపింగ్ మాల్,లకు వెళ్లి ప్రేమికులను అడ్డుకొనే విశ్వహిందూ పరిషత్ వారు 364 రోజులు ఆర్యసమాజ్




మందిరములో తప్పుడు వయస్సు ధృవీకరణ పత్రాలతో దొంగ పెళ్లిళ్లు చేసే హిందూ మనువాద ముష్కరులు,వాలెంటైన్స్ డే రోజున మాత్రమే నీతులు చెప్పడం అపహాస్యం అని క్రైస్తవ ధర్మ ప్రచార పరిరక్షణ సమితి అధ్యక్షులు జెరుషలేము మత్తయ్య దుయ్యబట్టారు.క్రైస్తవ మత ప్రబోదకుల ను వ్యతిరేకంగా హిందు మతోన్మాదులు అమాయక ప్రేమికులను ఇబ్బందులకు గురి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. అసభ్యత, అశ్లీలత లేకుండా కులమతాలకతీతంగా సమసమాజం స్థాపనకు ప్రేమ వివాహాలను




ప్రభుత్వం ప్రోత్సహించాలి కులాంతర వివాహాల ప్రోత్సాహకాలకు ప్రభుత్వం ఇచ్చే పారితోషికం 3 లక్షలకు పెంచాలని డిమాండ్ చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో బిషప్ స్వామిదాస్,రెవ కరుణాకర్, రెవడా అగ్రిప్ప,రెవ సురేష్ పాల్,రెవ జాన్ నాయక్ పాస్టర్ సమూయేలు,తదితరులు పాల్గొన్నారు.

# కుల మత వర్గ విభేదాలు లేనిది క్రీడా మైదానం






**అదనపు కలెక్టర్ పిచంద్రయ్య,ఏరియా జిఎం రాధాకృష్ణా,లు**

**మందమర్రి,ఫిబ్రవరి14(సూర్యరేఖ)** కుల మత వర్గ విభేదాలు లేని ప్రదేశం కేవలం క్రీడా మైదానం మాత్రమేనని అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య,ఏరియా జిఎం రాధాకృష్ణా,లు అన్నారు. పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో శనివారం రెండవ ఎడిషన్ చీఫ్ మినిస్టర్స్ కప్ - 2025-26మంచిర్యాల జిల్లాస్థాయి గేమ్స్ అండ్ స్పోర్ట్స్ సెలెక్షన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య, ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణా హాజరై క్రీడా పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య మాట్లాడుతూ... క్రీడాకారులు అన్ని క్రీడల్లో పాల్గొని తమ ఫిట్నెస్ ను సాధించుకోవాలని,క్రీడలు క్రీడల్లో పాల్గొన్న ప్రతి క్రీడాకారుని కి శరీరంతో పాటు మానసిక ఉల్లాసం కలిగి ఉండాలని ఆయన ఉద్ఘాటించారు. ముఖ్యంగా క్రీడ మైదానంలో వివిధ ప్రాంతాల నుండి వివిధ సంస్కృతుల నుండి విచ్చేసినటువంటి క్రీడాకారులు ఒకటిగా లక్ష్యాన్ని చేరుకోవడానికి ఏకతాటిపై సమిష్టిగా పోరాటం చేస్తారని ఆయన అన్నారు. క్రీడల వల్ల పోటీ తత్వమే కాకుండా నాయకత్వ లక్షణాలను ఆత్మ సైర్యాన్ని కలిగిస్తాయని క్రీడాకారులందరు కూడా వివిధ క్రీడల్లో పాల్గొనాలని,అదేవిధంగా ర్యాంకుల వైపు పరిగెత్తకుండా పిల్లల్ని క్రీడల వైపు కూడా మరలిచాలని ఆయన తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.అనంతరం సింగరేణి ఏరియా జిఎం ఏం రాధాకృష్ణ మాట్లాడుతూ...క్రీడల పట్ల సింగరేణి సానుకూలంగా స్పందిస్తుందని,సింగరేణి క్రీడలే కాకుండా రాష్ట్ర స్పోర్ట్స్ నుండి కానివ్వండి క్రీడా సంఘాలు వివిధ సంస్థలతో ఏర్పాటు చేసేటు వంటి క్రీడలను కూడా తమ ప్రోత్సహిస్తున్నామని, అవసరమైన వాటికి మైదానం సౌకర్యం కల్పిస్తూ ప్రజలను ప్రోత్సహిస్తున్నామని,క్రీడలను అభివృద్ధి చేయాలని ఆయన అన్నారు.నేడు గ్రామస్థాయి నుండి మండలం నుంచి కాన్స్టెన్సీ నుంచి జిల్లా స్థాయికి వచ్చినటువంటి క్రీడాకారులు ఇక్కడ తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి విజయబావుట ఎగరవేయాలని ఓడిపోయిన వారు నిరుత్సాహతకు గురి కాకుండా తమ లక్ష్యాన్ని చేరుకోవడానికి సరైన సంకల్పాన్ని చేసుకుని క్రమశిక్షణతో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా ఒలంపిక్ అసోసియేషన్ కోశాధికారి కనపర్తి రమేష్ మాట్లాడుతూ..క్రీడల పట్ల ప్రభుత్వం ఎన్నో జీఓలను విడుదల చేసినప్పటికీ



పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని,ఈ విషయంలో కలెక్టర్ చొరవ చూపాలని,సింగరేణి యాజమాన్యం ప్రైవేట్ క్రీడలను కూడా ప్రోత్సహిస్తూ తమ మైదానాలకు,కావలసిన సౌకర్యాలను కల్పిస్తున్నందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు.జరగబోయే రాష్ట్రస్థాయి పోటీల్లో మంచిర్యాల జిల్లా క్రీడా పతకాన్ని ఎగరవేయాలని క్రీడాకారులను కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఎడి చాతరాజుల దుర్గాప్రసాద్,స్థానిక సీఐ పర్స రమేష్,ఎస్సై గోపతి నరేష్,కృష్ణవేణి టాలెంట్ పాఠశాల కరస్పాండెంట్ రామ్ వేణు పిడి రోజా వరకుమారి,బాస్కెట్బాల్ కార్యదర్శి సుకుమార ఫ్రాన్సిస్,సీనియర్ క్రీడాకారులు కోచ్ లు,పీడీలు పీఈడీలు,మాస్టర్సతో పాటు పలు క్రీడా సంఘాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

## నేడు శంకర్ తండాలో బోగ్ బండార్ అన్నదాన కార్యక్రమం..



**శివంపేట్,ఫిబ్రవరి14(సూర్యరేఖ)** శివంపేట మండల కేంద్రంలోని భీమ్లా తాండ గ్రామపంచాయతీ పరిధిలోని శంకర్ తండాలో శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు తాండ పెద్దలు యువకుల సమక్షంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని గిరిజన సోదరులు తెలిపారు.ఈ సందర్భంగా బాలు నాయక్,గిరిజన సోదరులు మాట్లాడుతూ...లంబాడీల్లో జ్ఞానజ్యోతిని వెలిగించిన గొప్ప ఆధ్యాత్మిక గురువు,ఆరాధ్యదైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్,ప్రజల మేలు కోసం ఆయన అనేక ఉద్యమాలు చేశారు.వీటిలో ఆర్థిక సంస్కరణలు,మత మార్పిడులను అరికట్టడం, క్షేత్రధర్మాన్ని రక్షించడం వంటివి ప్రధానమైనవి.. బంజారాల సంస్కృతికి ఆధ్యాత్మికతను జోడిస్తూ, దేశమంతా సంచరిస్తూ,హితబోధ చేశారు. దేశమంతా ఛిన్నాభిన్నంగా ఉన్న బంజారా సమాజాన్ని సేవాలాల్ ఏకం చేశారు.ఊరికి దూరంగా అడవిలో స్థిరమైన తండా వ్యవస్థను పటిష్ఠంగా నిర్మాణం చేశారు.మూఢనమ్మకాలు,హింస,మద్యపానం మొదలైన వ్యసనాలకు బానిస కాకుండా స్వచ్ఛమైన జీవనం కొనసాగించాలని ఆయన బంజారాలకు హితోపదేశం చేశారు.బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా అహింసా సిద్ధాంతానికి పునాదులు వేశారు1739 ఫిబ్రవరి 15న అనంతపురం జిల్లా గుత్తి మండలంలోని రాంజీనాయక్ తండాలో జన్మించారు సేవాలాల్ తండ్రి భీమానాయక్,తల్లి ధర్మిణి బాయి సేవాలాల్ పశువులను మేపడానికి వెళ్లే వారు.తల్లి తనకిచ్చిన చద్దిని ఆకలితో ఉన్నవారికి పెట్టి,అడవిలో దొరికే బంకమట్టితో రొట్టెలు చేసి తినేవారాయన.ఈ విచిత్ర ప్రవర్తన తల్లితండ్రులకు,తండాలోని ప్రజలకు ఆశ్చర్యం కలిగించేది.ఆకలితో ఉన్నవాడికి అన్నం, దాహంతో ఉన్నవాడికి మంచి నీళ్ళు ఇవ్వాలని,దారి తప్పిపోయి ఆగమవుతున్న వారికి మంచి మార్గం చూపించాలని,సహాయం కోరిన వారికి అండగా ఉండాలని ఏడుస్తూ కూర్చుంటే ఉన్నతులు కాలేరని...ఎన్నో జీవిత సత్యాలను తెలియజేశారు. క్షణంలోనే మన మాటలు ఏ ఖండాంతరాలకైనా చేరిపోతాయని,నీళ్ళను సైతం డబ్బుతో కొనాల్సిన రోజు వస్తుందని,ఎడ్లు లేకుండానే బండ్లు నడుస్తాయని...నేడు మన అనుభవంలో ఉన్న సెల్ఫోన్ నీళ్లు,వాహనాలను గురించి ఆనాడే సేవాలాల్ చెప్పారు.ఈయన మహిమలపై అనేక కథనాలున్నాయి.బంజారాల ఆరాధ్యదైవమైన సేవాలాల్ మహరాజ్ జీవితం యావత్ సమాజానికి ఆదర్శప్రాయం. గోర్బోలి భాషను రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చాలి,సేవాలాల్ విగ్రహాన్ని పార్లమెంట్లో ప్రతిష్ఠించాలి,ఈయన చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలి సేవాలాల్ జయంతి రోజైన ఫిబ్రవరి 15ను సెలవు దినంగా ప్రకటించి, జయంత్యుత్సవాలు నిర్వహించాలని బంజారాలు కోరుతున్నారు.ఈ సందర్భంగా శంకర్ తండాలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా గిరిజన సోదరులు విజ్ఞప్తి చేశారు

## విద్యార్థులు చదువుతో పాటు శాస్త్ర సాంకేతిక రంగాల్లో రాణించాలి..

**విద్యార్థులు శాస్త్ర,సాంకేతిక నైపుణ్యాలు అలవర్చుకోవాలి..**
**ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్**







**రాజేంద్రనగర్,ఫిబ్రవరి14(సూర్యరేఖ) :** రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని కాటేదాన్ సాయి మోడల్ స్కూల్ లో నిర్వహించిన రోబోటిక్స్ సైన్స్ ఫెయిర్ ప్రదర్శనను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శనివారం సందర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన వివిధ రకాల రోబోటిక్ నమూనాలను,సైన్స్ ప్రాజెక్టులను ఆయన ఆసక్తిగా తిలకించి,వాటి పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...నేటి ఆధునిక యుగంలో శాస్త్ర సాంకేతిక రంగాలకు ఎంతో ప్రాధాన్యత ఉందని ద్యార్థులు చిన్నతనం నుంచే ఇటువంటి నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు.విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడంలో సైన్స్ ఫెయిర్లు ఎంతగానో దోహదపడతాయని ఆయన కొనియాడారు. విద్యార్థులు కేవలం పుస్తక విజ్ఞానానికే పరిమితం కాకుండా ప్రయోగాత్మక విద్యపై అవగాహన పెంచుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.విద్యార్థులు ప్రయోగ పద్ధతిని అలవర్చుకొని మేధావులుగా ఎదగాలని సూచించారు. విద్యారంగంలో జిల్లా మార్గదర్శకంగా నిలవాలని కావాలని ఆకాంక్షించారు.ఆధునిక సాంకేతికత వేల సంవత్సరాల నిరంతర నిర్విరామ కృషితో సాధ్యపడిందన్నారు.ఇలాంటి లక్షణాలను విద్యార్థులు పుణికిపుచ్చుకోవాలన్నారు.విద్యార్థులు ఆలోచనా శక్తిని పెంపొందించుకోవడంలో ఉపాధ్యాయుల కృషి ఎనలేనిదన్నారు.సైన్స్ అంటేనే తెలుసుకోవడమని, ఒక చిన్న ప్రశ్న నుంచే ఎంతో మేథోమదనం జరిగి కొత్త ఆవిష్కరణలు రూపుదిద్దుకుంటాయన్నారు.ఇలాంటి విశ్లేషణాత్మకతను బాల్యదశ నుంచే అలవాటు చేసుకోవాలని సూచించారు.ఇంతటి చక్కని ప్రదర్శనను ఏర్పాటు చేసిన పాఠశాల యాజమాన్యాన్ని, ఉపాధ్యాయులను అద్భుతమైన ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్,ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం,స్థానిక నాయకులు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మల్లికార్జున స్వామి రథోత్సవ వేడుకలో పాల్గొన్న మందముల పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్,ఫిబ్రవరి14(సూర్యరేఖ)**ఓల్డ్ రామంతాపూర్ శివాలయంలో శివరాత్రి సందర్భంగా శనివారం రథోత్సవ వేడుక సాయంత్రం అంగ రంగ వైభవంగా, కన్నుల పండుగగా జరిగింది. మేడిపల్లి ప్రశాంత్ రెడ్డి,మేడిపల్లి విశాల్ రెడ్డి,ల అద్వర్యంలో శ్రీభ్రమరాంబ మల్లికార్జునస్వామి రథోత్సవ వేడుకకు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి విచ్చేసి శ్రీమల్లికార్జున స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.తదనంతరం పరమేశ్వర్ రెడ్డి భక్తులందరికీ అభివాదం చేస్తూ..భక్తులతో కలిసి నడుస్తూ స్వామి వారి రథోత్సవ వేడుకలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రామంతాపూర్ శివాలయం ఛైర్మెన్ షాగా శ్రీధర్,ధర్మకర్తలు చిటికల కృష్ణ,అరుణ్ సాయి,కాసర్ల శేఖర్ రెడ్డి సీమకనుల జంగయ్య,మింగ శోభ,లోడి శిరీష్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తాఫిక్ రామంతాపూర్ డివిజన్ అధ్యక్షులు రఫీక్,వల్లపు శ్రీకాంత్ యాదవ్,గరిక సుధాకర్,నామ్ రాజీ రెడ్డి,మేడేపల్లి వినయ్ రెడ్డి సందీప్ భాస్కర్ భాస్కర్ గంగపుత్ర మెంగా రవి జంగయ్య,బులెట్ అశోక్ సచిన్ సర్వి సంతోష్ సతీష్ గౌడ్ పూస సత్యనారాయణ అంబిక రామ రాజు ముత్యాల బాబు ముత్యాల జంగయ్య సామియెల్,నాగ మల్లయ్య చింటూ సంతోష్,కశ్మాల్లా శంకర్ గౌతమ్ కిరణ్ ఉమేష్ కన్నాయాదవ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బలంగా పుంజుకున్న బిజెపి పార్టీ

## మున్సిపల్ ఎన్నికల్లో పెరిగిన ఓట్ల శాతం..

## బిజెపిపై ఆసక్తి చూపుతున్న యువతతో పాటు మహిళలు,పురుషులు..

## కౌన్సిలర్ గా ఒక సీటే గెలిచిన,12 స్థానాల్లో గట్టి పోటీ..





**రామాయంపేట,ఫిబ్రవరి14 (సూర్యరేఖ)** రామయంపేట పట్టణంలో బిజెపి బలమైన శక్తిగా ఎదిగింది అనడానికి మున్సిపల్ ఎన్నికలే నిదర్శనం. ఎక్కడ తప్పిదం జరిగిందని బిజెపి రామాయంపేట పట్టణ ప్రజలను పూర్తిస్థాయిలో సన్నద్ధం చేసినప్పటికీ మొదటి నుంచి కూడా నియోజకవర్గ ఏర్పాటని అంశాన్ని ప్రజల్లోనికి పూర్తిస్థాయిలో తీసుకువెళ్లి భారతీయ జనతా పార్టీ సప్లీకృతం అయింది.అయినప్పటికీ మున్సిపాలిటీ లో 9వార్డులో బలమైన శక్తిగా నిలుస్తూ కేవలం ఒక్కటే వార్డులో గెలవడం భారతీయ జనతా పార్టీని కొంతవరకు నిరాశపరిచింది.గతంతో పోల్చుకున్నట్లయితే నాలుగు ఐదు శాతం ఉన్న భారతీయ జనతా పార్టీ ఓటు బ్యాంకు ఈరోజు గణనీయంగా 30శాతానికి పెరగడం ఓగొప్ప విషయం. అయినప్పటికీ ఒకటి 6,9 మినహా అన్ని వార్డుల్లో కూడా కాంగ్రెస్ గెలిచిన భారతీయ జనతా పార్టీ పైనే గెలిచింది.బిఆర్ఎస్ గెలిచిన భారతీయ జనతా పార్టీ పైనే గెలిచింది. అయినప్పటికీ పదో వాడు రెండోవాడు మూడో వార్డులో చివరి వరకు పోరాడి 16,25,35 ఓట్ల తేడాతో ఈ మూడు వార్డులను భారతీయ జనతా పార్టీ చేజార్చుకున్నది. ఒకవేళ ఆ మూడు గెలిచి ఉంటే రామాయంపేట మున్సిపాలిటీలో ఒక బలమైన శక్తిగా ఎదిగి మున్సిపాలిటీ పాలకవర్గంలో ఒక నిర్ణయాత్మకమైన శక్తిగా ఉండే అవకాశం ఉండేది.భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు తమ శక్తికి మించి పనిచేయడం, నాయకులు నాయకత్వం కూడా సమిష్టిగా పనిచేయడం ఎట్టి పరిస్థితుల్లో రామాయంపేట మున్సిపాలిటీలో తమ యొక్క సత్తా చాటడం కోసం చివరి వరకు పోరాడి ఓటమిపాలైంది.భారతీయ జనతా పార్టీకి అంది వచ్చిన అన్ని అవకాశాలను ప్రజల్లోనికి తీసుకువెళ్లడంలో నియోజకవర్గ సాధన మరియు రెవిన్యూ డివిజన్ బస్ డిపో పాలిటెక్నిక్ ఐటిఐ తదితర అంశాలు ఉన్నతమైన వర్గాలను యువతను విద్యావంతులను ఆకర్షించినప్పటికీ ఫలితాల్లో కొంత ఒడిదోడుకులను ఎదుర్కొన్నది. భారతీయ జనతా పార్టీ అయినా పట్టు విడవకుండా ప్రతి వార్డులో కూడా తనదైన ముద్రను వేసింది. కాంగ్రెస్,బిఆర్ఎస్ నాయకులకు సవాలు విసిరి భారతీయ జనతా పార్టీ ముందుకు సాగింది. ఎక్కడ కూడా వెనుకడుగు వేయకుండా అనేక సందర్భాల్లో కూడా మిగతా పార్టీలకు దీటుగా ప్రతిఘటిస్తూ ప్రతివాదులో పోరాటపటమను ప్రదర్శించింది. ముఖ్యంగా వాళ్ళ నాయకత్వం గానీ ఆ పార్టీ కార్యకర్తలు శ్రమ ఆ పార్టీ నాయకుల యొక్క కష్టం రామాయంపేట ఉమ్మడి మండలంలోని సర్పంచులు, ఉపసర్పంచులు వార్డు మెంబర్లు నాయకులు అందరూ కూడా కసితో పని చేయడం గెలుపు కోసం పోరాటం చేయడం ఇక్కడ కొట్టొచ్చినట్టు కనిపించింది. అయినప్పటికీ దురదృష్టం వెంటాడి దగ్గర దగ్గరగా మూడు స్థానాలను కోల్పోయి ఒకే స్థానంలో నిలబడి ఈరోజు భారతీయ జనతా పార్టీ రాబోయే రోజుల్లో తనదైన పటిమ ప్రదర్శించి అధికార పక్షాన్ని నిలదీయడం కోసం తన ఊహలను తయారు చేసుకొని ముందుకు సాగి ప్రజల పక్షాన పోరాటాలు చేయాలని కృత నిశ్చయంతో ఉన్నట్టు కనిపిస్తుంది.ఎవరు ఏమనుకున్నా రాజకీయ పరిశీలకులు మాత్రం రామాయంపేట మున్సిపాలిటీలో భారతీయ జనతా పార్టీ మంచి ఓట్ల శాతం సంపాదించి కాంగ్రెస్,బీఆర్ఎస్ గట్టి సవాల్ విసిరినట్టు చెప్తా ఉన్నారు ఏదేమైనా రామాయంపేట ప్రజల ముందు ఉంచిన నియోజకవర్గ సాధించడం, రెవిన్యూ డివిజన్ సాధించడం,బస్ డిపో నిర్మాణం అనే మూడు అంశాలను తీసుకొని మునుముందు ఉద్యమాల ధార అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పట్టు బిగించడం కోసం భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తుంది.అయినా నియోజకవర్గ సాధించడం అనేది భారతీయ జనతా పార్టీకి చాలా సులభం వాళ్ళ రాష్ట్ర నాయకత్వాన్ని ఒప్పించి కిషన్ రెడ్డి కూడా ఈరోజు ఈ నియోజకవర్గాల పునర్విభజన కమిటీకి చైర్మన్ గా ఉండడం,ఎంపీ కూడా భారతీయ జనతా పార్టీ అభ్యర్థి రఘునందన్ రావు ఉండడం వీళ్లకు కలిసొచ్చే అంశాలు తద్వారా ప్రజల మన్నాలను పొందాలని ప్రజల్లోనికి భారతీయ జనతా పార్టీని తీసుకెళ్లాలని వాళ్ల నాయకత్వం ఆలోచిస్తున్నట్టు తెలుస్తుంది.ఇంకా కొన్ని రోజుల్లో ఈ జరగబోయే పరిణామాల కోసం రామాయంపేట ప్రజలు వేచి చూడక తప్పదు.రామాయంపేట ప్రజల కల నియోజకవర్గంలో ఏర్పాటును ఏ పార్టీ ముందుకొచ్చి సాధిస్తుందో వేచి చూడాల్సిందే..?

## సీల్డ్ కవర్‌లో రామగుండం మేయర్ పేరు.!

**సీఎం చేతుల్లోకి సీల్డ్ కవర్.?**



**రామగుండం,ఫిబ్రవరి14(సూర్యరేఖ)** రామగుండం మేయర్ అభ్యర్థి ఎంపిక సీఎం రేవంత్ రెడ్డి చేతుల్లోకి వెళ్లినట్లు సమాచారం.మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పర్యవేక్షణలో,ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ అభిప్రాయంతో మేయర్ అభ్యర్థి పేరు ఖరారు కానున్నట్లు తెలుస్తోంది.సాధ్యమైనంత త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని సమాచారం.మేయర్ పదవికి మహంకాళి స్వామి,నెలకంటి రాము సహా మరో ముగ్గురు పేర్లు పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది.వీరిలో ఒకరి పేరు సీల్డ్ కవర్‌లో ఉండనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి.డిప్యూటీ మేయర్ పదవిని మైనారిటీ వర్గానికి ఇవ్వాలనే చర్చ జరుగుతుండగా,ఎల్లుండి డిప్యూటీ మేయర్ ఎన్నిక జరగకపోవచ్చని సమాచారం.కాంగ్రెస్ కార్పొరేటర్లు అందరూ హైదరాబాద్‌లోని విడిదిలో బస చేసి,ఎల్లుండి నేరుగా సమావేశానికి హాజరుకానున్నట్లు తెలుస్తోంది.

## ఏరియాకు పూర్వ వైభవం రావాలని కనకదుర్గాదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు..


**ఏరియా జిఎం రాధాకృష్ణ దంపతుల చేతుల మీదుగా గణపతి పూజ,లక్ష్మీగణపతి హోమం**



**మందమర్రి,ఫిబ్రవరి14(సూర్యరేఖ)** ఏరియాలో తలపెట్టిన ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ ఫేజ్2 పనులు త్వరలో పూర్తికావాలని,ఏరియాకు పూర్వ వైభవం రావాలని,ఏరియాలోని రామకృష్ణాపూర్ ఓసిపి ఆవరణలోని కనకదుర్గ దేవి ఆలయంలో నిర్వహించిన పూజా కార్యక్రమాలలో సింగరేణి ఏరియా జిఎం ఎన్.రాధాకృష్ణశ్రీవాణి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.మందమర్రి వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రధాన అర్చకులు అనంతచారి ఆధ్వర్యంలో శనివారం గణపతి పూజ, లక్ష్మీగణపతి హోమంను అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏరియా జిఎం. రాధాకృష్ణ మాట్లాడుతూ...ఆర్కె ఓసిపి ఫేజ్02 అనుమతులు, పనులు త్వరగా పూర్తి కావాలని, రామకృష్ణపూర్ కి పూర్వ వైభవం రావాలని, సింగరేణి ఉద్యోగుల కుటుంబాలు శుభిష్టంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. అమ్మవారి కృప,కరుణ కటాక్షాలు అందరిపై ఎల్ల వేళల ఉండాలని అయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎస్వోటు జిఎం జి.ఎల్ ప్రసాద్, డిజిఎం ఐఈడి కిరణ్ కుమార్,డిజిఎం సర్వే దేశాయ్, ఎస్టేట్ అధికారిని నవనీత,ఎన్విరాన్మెంట్ అధికారి వెంకటరెడ్డి,ఏరియా హాస్పిటల్ రామకృష్ణాపూర్ డివైసిఎంఓ మధు కుమార్,సీనియర్ సెక్యూరిటీ అధికారి రవి,ఆర్కే ఓసిపి మేనేజర్ పంకజ్, యూనియన్ నాయకులు,ఆర్కే ఓసిపి ఉద్యోగులు పాల్గొన్నారు.

## విద్యుత్ స్తంభంపై చిక్కుకున్న పిల్లి..

**రెస్క్యూ చేసి కాపాడిన విద్యుత్ సిబ్బంది**




**రాజేంద్రనగర్,ఫిబ్రవరి14(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ డివిజన్ లో ప్రమాదకరంగా విద్యుత్ తీగలు మారాయి.హిమాయత్ సాగర్ సెక్షన్ లో పీ అండ్ టీ కాలనీలో విద్యుత్ స్తంభంపైన ఉన్న కేబుల్లో పిల్లి చిక్కుకుంది. ఈ విషయం కాస్త స్థానికులు గుర్తించి విద్యుత్ విభాగం అధికారులకు తెలియజేశారు.ఈ నేపథ్యంలో విద్యుత్ సిబ్బంది అక్కడకు చేరుకొని పిల్లిని కాపాడేందుకు శతవిధాలా ప్రయత్నించారు.విద్యుత్ సిబ్బంది మనోజ్,జేఎల్ఎం,రామకృష్ణ,ఆర్టిజన్ కలిసి ఆ పిల్లని క్షేమంగా కిందికు దించారు.దీంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

## గ్రూప్-1 విజేతలు రేపటి సమాజానికి దిక్సూచీలు

**ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**






**రాజేంద్రనగర్,ఫిబ్రవరి14(సూర్యరేఖ) :** గ్రూప్-1 విజేతలు భావి తరాలకు దిక్సూచీలని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ అన్నారు.రాజేంద్రనగర్ నియోజక వర్గం శంషాబాద్‌లోని కృష్ణ ప్రదీప్ 21 సెంచరీ ఐఏఎస్ క్యాంపస్‌లో శనివారం గ్రూప్-1 విజేతల సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ కర్నూలు ఎంపీ నాగరాజుతో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేసి, గ్రూప్-1 పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి ఉద్యోగాలు పొందిన విజేతలను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ..కఠిన శ్రమ,పట్టుదలతో గ్రూప్-1 వంటి అత్యున్నత స్థాయి ఉద్యోగాలను సాధించిన అభ్యర్థులు యువతకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు.ప్రభుత్వ సర్వీసులో చేరబోతున్న వీరంతా నిరుపేదలకు సామాన్య ప్రజలకు జవాబుదారీగా ఉంటూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.విద్యార్థులను భావి భారత అధికారులుగా తీర్చిదిద్దుతున్న కృష్ణ ప్రదీప్‌ను,వారి బృందాన్ని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభినందించారు.ఈ కార్యక్రమంలో అకాడమీ చైర్మన్ కృష్ణ ప్రసాద్, అకాడమీ యాజమాన్యం అధ్యాపకులు విజేతలు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# విశ్వక్ సేన్ 'ఫంకీ'కి డీసెంట్ స్టార్ట్.. వాలెంటైన్స్ వీక్ ఎఫెక్ట్‌తో బాక్సాఫీస్ వద్ద మంచి ఓపెనింగ్స్

మాస్ కా దాస్ విశ్వక్ సేన్ హీరోగా, 'జాతిరత్నాలు' ఫేమ్ దర్శకుడు అనుదీప్ కేవీ కాంబినేషన్‌లో వచ్చిన అవుట్ అండ్ అవుట్ కామెడీ ఎంటర్‌టైనర్ ఫంకీ బాక్సాఫీస్ వద్ద డీసెంట్ ఓపెనింగ్స్ నమోదు చేసింది. ఫిబ్రవరి 13న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మొదటి రోజే ప్రపంచవ్యాప్తంగా సుమారు రూ. 2.5 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించినట్లు ట్రేడ్ వర్గాలు వెల్లడిస్తున్నాయి. వాలెంటైన్స్ వీక్ కావడంతో ముఖ్యంగా యూత్ ఆడియన్స్ థియేటర్లకు ఆకర్షితులవుతున్నట్లు కనిపిస్తోంది. తెలుగు రాష్ట్రాల్లో ఈ చిత్రానికి మంచి స్పందన లభిస్తోంది. ముఖ్యంగా నైజాం ఏరియాలో సుమారు రూ. 1.25 కోట్లు గ్రాస్ వచ్చినట్లు సమాచారం. ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు రూ. 1 కోటి వరకు వసూళ్లు నమోదయ్యాయి. ఇక ఇతర రాష్ట్రాలు, ఓవర్సీస్ కలుపుకుని మరో రూ. 25 లక్షల వరకు గ్రాస్ వచ్చినట్లు ట్రేడ్ అంచనాలు చెబుతున్నాయి. అనుదీప్ కేవీ స్టైల్ కామెడీ టైమింగ్, విశ్వక్ సేన్ ఎనర్జిటిక్ పెర్ఫార్మెన్స్ సినిమాకు ప్రధాన బలాలుగా నిలిచాయని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. సుమారు రూ. 15 కోట్ల బడ్జెట్‌తో రూపొందిన ఈ సినిమా బ్రేక్ ఈవెన్ సాధించాలంటే వచ్చే రోజుల్లో నిలకడైన కలెక్షన్లు అత్యవసరం. అయితే నేడు వాలెంటైన్స్ డే, రేపు ఆదివారం సెలవు దినం కావడంతో వీకెండ్‌లో వసూళ్లు పెరిగే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. యంగ్ ఆడియన్స్ నుండి మంచి టాక్ రావడం కూడా సినిమాకు ప్లస్ పాయింట్‌గా మారుతోంది. ఈ చిత్రంలో హీరోయిన్‌గా కయాదు లోహర్ నటించగా, సంగీతాన్ని భీమ్స్ సిసిరోలియో అందించారు. ఇప్పటికే పాటలు సోషల్ మీడియాలో చార్ట్‌బస్టర్లుగా మారి సినిమాకు మంచి బజ్ తీసుకొచ్చాయి. మొత్తానికి కామెడీ, యూత్‌ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ కలయికగా వచ్చిన 'ఫంకీ'కి మొదటి రోజు డీసెంట్ స్టార్ట్ లభించడం చిత్రబృందానికి ఊరటనిచ్చింది. వీకెండ్ కలెక్షన్లు ఎలా ఉంటాయన్నదే ఇప్పుడు ఇండస్ట్రీలో ఆసక్తికరంగా మారింది.




## 'బ్యాండ్ మేళం' వాలెంటైన్స్ గ్లింప్స్ వైరల్.. రోషన్‌శ్రీదేవి ఎమోషనల్ లవ్ స్టోరీపై పెరిగిన అంచనాలు

టాలీవుడ్ యంగ్ పెయిర్ హర్ష్ రోషన్, శ్రీదేవి జంటగా నటిస్తున్న లేటెస్ట్ లవ్ అండ్ ఎమోషనల్ ఎంటర్‌టైనర్ బ్యాండ్ మేళం పై రోజురోజుకీ ఆసక్తి పెరుగుతోంది. కొత్త దర్శకుడు సతీష్ జవ్వాజి తెరకెక్కిస్తున్న ఈ చిత్రాన్ని టాలీవుడ్ ప్రముఖ రచయిత కోన వెంకట్ సమర్పిస్తున్నారు. కోన ఫిలిం కార్పొరేషన్ బ్యానర్‌పై కావ్య, శ్రావ్యలు నిర్మిస్తున్న ఈ సినిమా ప్రస్తుతం యువ ప్రేక్షకుల్లో మంచి బజ్ సొంతం చేసుకుంది. ప్రేమికుల దినోత్సవాన్ని పురస్కరించుకుని చిత్రబృందం 'బ్యాండ్ మేళం' స్పెషల్ గ్లింప్స్‌ను విడుదల చేసింది. ఈ గ్లింప్స్‌లో హీరో తన ప్రేమను వ్యక్తపరుస్తూ చెప్పిన ఎమోషనల్ డైలాగ్స్ ప్రేక్షకులను హత్తుకునేలా ఉన్నాయి. రొమాంటిక్ టోన్‌తో పాటు భావోద్వేగ సన్నివేశాలు సినిమాపై ఆసక్తిని మరింత పెంచాయి. విడుదలైన కొన్ని గంటల్లోనే ఈ గ్లింప్స్ సోషల్ మీడియాలో వైరల్ అవ్వడం విశేషం. 'బ్యాండ్ మేళం' పూర్తి స్థాయి ప్రేమకథగా ఉండబోతున్నప్పటికీ, ఇందులో కుటుంబ భావోద్వేగాలకు కూడా పెద్దపీట వేసినట్లు గ్లింప్స్ చూస్తే అర్థమవుతోంది. యువతను ఆకట్టుకునే రొమాన్స్‌తో పాటు హృదయాన్ని తాకే ఎమోషనల్ కంటెంట్ ఈ సినిమాకు ప్రధాన బలంగా నిలవనుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇంతకుముందు 'కోర్ట్' సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్న రోషన్‌శ్రీదేవి జంట మరోసారి ప్రేక్షకుల ముందుకు రావడం ఈ ప్రాజెక్ట్‌కు ప్లస్ పాయింట్‌గా మారింది.

# రాజాసాబ్‌లో డూప్ అంటూ ట్రోలింగ్.. స్పందించిన హీరోయిన్



ప్రభాస్– మారుతి కాంబినేషన్‌లో 'ది రాజాసాబ్' సినిమా ప్రకటించినప్పటి నుంచి విమర్శలు వెంటాడుతూనే ఉన్నాయి. తీరా సినిమా రిలీజయ్యాక కూడా ట్రోలింగ్స్ మరింత పెరిగాయే తప్ప ఆగలేవు. ముఖ్యంగా ప్రభాస్‌కు చాలాచోట్ల డూప్ ఉపయోగించడంపై విపరీతమైన విమర్శలు వచ్చాయి. ఓ ఫైట్ సీన్ కోసం హీరోయిన్ మాళవిక మోహనన్‌కు కూడా డూప్ ఉపయోగించడంతో తనను కూడా ట్రోల్ చేశారు.

ట్రోలింగ్‌పై స్పందించిన హీరోయిన్ తాజాగా ఈ వివాదంపై మాళవిక మోహనన్ స్పందించింది. ఈ మేరకు సోషల్ మీడియాలో ఓ ట్వీట్ చేసింది. ది రాజాసాబ్ సినిమాలో నేనే స్వతాహాగా స్టంట్స్ చేశానని చెప్పుకున్నాను. అయితే నా బాడీ డబుల్ (డూప్) యాక్షన్ సీన్‌లో ఉన్నట్లుగా ఓ ఫోటో వైరలవుతోంది. ఆ ఫోటోలో ఉన్న వ్యక్తి స్టంట్ ఆర్టిస్ట్.. అలాగే నా డూప్ కూడా!

### చిన్నతనం నుంచే..

ముందుగా నేను చెప్పొచ్చేదేంటంటే.. నాకు యాక్షన్ అంటే ఇష్టం. ఫైట్ సన్నివేశాల్లో పాల్గొనడాన్ని ఆస్వాదిస్తాను. చిన్నతనం నుంచే నేను స్పోర్టివ్ అమ్మాయిని. కొత్త విషయాలు నేర్చుకోవడం, శరీరాన్ని ఛాలెంజ్ చేయడం అంటే చాలా ఇష్టం. రెండో విషయం.. సెట్‌లో ఎప్పుడూ స్టంట్ డబుల్స్ సిద్ధంగా ఉంటారు. నటీనటులు సొంతంగా యాక్షన్ సీన్స్ చేసినా సరే వారు అందుబాటులోనే ఉంటారు.

### రిస్కీ షాట్స్ మాత్రం..

వారు అనుభవజ్ఞులు కాబట్టి.. యాక్షన్ డైరెక్టర్ వారిని ఫైట్ రిహార్సల్స్ చేయమని చెప్తాడు. ఫైనల్ షాట్ మాత్రం మాపై చిత్రీకరిస్తారు. అయితే కొన్ని సన్నివేశాలు చాలా ప్రమాదకరం అని భావించినప్పుడు నటులకు బదులుగా స్టంట్ డబుల్‌ను సీన్ పూర్తిచేయమని అడుగుతారు. ఎందుకంటే ప్రొఫెషనల్స్ అయితే ఏ సమస్యా లేకుండా వాటిని ఈజీగా చేయగలరు.

### వివరణ అక్కర్లేదు

ఫైనల్‌గా.. నేను ఫైట్ సీన్స్ సమర్థవంతంగా చేసేందుకు నా స్టంట్ డబుల్ ఎంతగానో తోడ్పడింది అంటూ వీడియోలు షేర్ చేసింది. ఒక్క ట్వీట్ ద్వారా యాక్షన్ సీన్స్ తానే చేసినట్లు క్లారిటీ ఇచ్చింది. ఇది చూసిన అభిమానులు నువ్వు టాలెంటెడ్ అని మాకు తెలుసు.. నువ్వు ఎలాంటి వివరణ ఇచ్చుకోవాల్సిన అవసరం లేదు అంటున్నారు. ప్రస్తుతం రాజాసాబ్ హాట్‌స్టార్‌లో అందుబాటులో ఉంది.



# 'విశ్వనాథన్ అండ్ సన్స్'గా సూర్య వైరల్ అవుతున్న టైటిల్!

తమిళ అగ్ర దర్శకుడు సూర్య, దర్శకుడు వెంకీ అట్లూరి కాంబినేషన్‌లో రూపొందుతున్న ప్రతిష్టాత్మక చిత్రానికి సంబంధించి ఆసక్తికరమైన అప్‌డేట్ ఫిలిం నగర్ వర్గాల్లో చక్కర్లు కొడుతోంది. చూబతీఅఘు46 గా రాబోతున్న ఈ ప్రాజెక్ట్‌కి 'విశ్వనాథన్ అండ్ సన్స్' అనే టైటిల్‌ను చిత్ర యూనిట్ పరిశీలిస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ తుది దశకు చేరుకోగా.. కేవలం ఐదు రోజుల చిత్రీకరణ మాత్రమే మిగిలి ఉండటంతో నిర్మాతలు పోస్ట్ ప్రొడక్షన్ పనులపై దృష్టి సారించారు. ఈ చిత్రం విడుదల తేదీపై నిర్మాత నాగవంశీ క్లారిటీ ఇస్తూ.. సూర్య నటిస్తున్న మరో చిత్రం 'కరుప్పు' విడుదలైన మూడు నాలుగు నెలల తర్వాతే ఈ సినిమా థియేటర్లలోకి వస్తుందని స్పష్టం చేశారు. 'కరుప్పు' చిత్రం ఏప్రిల్ 2026లో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉండటంతో, వెంకీ అట్లూరి దర్శకత్వంలోని ఈ మూవీ జూలై లేదా ఆగస్టు 2026లో విడుదల కానుంది. సూర్య కెరీర్‌లో విభిన్నమైన కథాంశంతో వస్తున్న ఈ చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి.

## ధనుష్‌తో పెళ్లి పుకార్లపై మృణాల్ ఠాకూర్ ఫుల్ క్లారిటీ.. ఏప్రిల్ 1న చేసుకుంటా అంటూ సెటైర్



సినీ ఇండస్ట్రీలో రూమర్స్ అనేవి కొత్త విషయం కాదు. ఇద్దరు నటీనటులు కలిసి ఒక ఈవెంట్‌లో కనిపించినా, సోషల్ మీడియాలో వారిద్దరి మధ్య ఏదో సంబంధం ఉందనే వార్తలు చక్కర్లు కొడుతుంటాయి. ఇదే పరిస్థితి ప్రస్తుతం కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ మరియు బాలీవుడ్ హీరోయిన్ మృణాల్ ఠాకూర్ విషయంలో కూడా కనిపిస్తోంది. గత కొద్ది రోజులుగా వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నారన్న ప్రచారం సోషల్ మీడియా నుంచి మెయిన్ స్ట్రీమ్ మీడియా వరకూ హాట్ టాపిక్‌గా మారింది. ఈ రూమర్స్‌కు అసలు కారణం ఒక పార్టీ. ఓ ప్రైవేట్ ఈవెంట్‌లో ధనుష్, మృణాల్ ఇద్దరూ కలిసి కనిపించడంతో మొదట సోషల్ మీడియాలో చర్చ మొదలైంది. దానికి తోడు మృణాల్ నటించిన ఓ సినిమా ఈవెంట్‌కు ధనుష్ హాజరుకావడం ఈ అనుమానాలకు మరింత బలం చేకూర్చింది. అప్పటి నుంచి వీరిద్దరూ రిలేషన్‌లో ఉన్నారని, త్వరలో పెళ్లి చేసుకోబోతున్నారనే వార్తలు వరుసగా వినిపించాయి. మృణాల్ గతంలో "మేము కేవలం మంచి స్నేహితులమే" అని చెప్పినా కూడా ఈ ప్రచారానికి బ్రేక్ పడలేదు. కొందరు అయితే మరో అడుగు ముందుకేసి వాలెంటైన్స్ డే రోజున అంటే ఫిబ్రవరి 14న వీరిద్దరూ పెళ్లి చేసుకోబోతున్నారని కథనాలు సృష్టించారు. ఇటీవల తన హిందీ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న మృణాల్ ఠాకూర్‌ను యాంకర్ నేరుగా ఈ విషయంపై ప్రశ్నించాడు. "ఫిబ్రవరి 14న ధనుష్‌తో పెళ్లి చేసుకుంటున్నారా?" అని అడగగా మృణాల్ నవ్వుతూ వ్యంగ్యంగా సమాధానం ఇచ్చింది. "ఫిబ్రవరి 14 కాదుడ ఏప్రిల్ 1న చేసుకుంటానేమో. ఎందుకంటే అది ఏప్రిల్ ఫూల్స్ డే కదా!" అంటూ చమత్కరించింది. ఈ వ్యాఖ్య సోషల్ మీడియాలో వెంటనే వైరల్ అయింది. అదే ఇంటర్వ్యూలో మృణాల్ మాట్లాడుతూ, "ఈ రూమర్స్ ఎక్కడి నుంచి వచ్చాయో కూడా నాకు తెలియదు. కొందరు 'మృణాల్ పెళ్లి అధికారికంగా ఖరారు అయింది' అంటూ ప్రచారం చేస్తున్నారు. ఇది నిజంగా భయంకరంగా ఉంది" అని చెప్పింది. ఇలా క్లియర్ క్లారిటీ ద్వారా ధనుష్‌తో పెళ్లి వార్తలకు మృణాల్ పూర్తిగా చెక్ పెట్టినట్టే అయ్యింది. గతంలో ఈ డేటింగ్ రూమర్స్‌పై మృణాల్ ఒక పోస్ట్ పెట్టి "విని నవ్వుకుంటాం" అని రాసింది. అయితే ఇప్పుడు మొదటిసారి ఓ ఇంటర్వ్యూలో డైరెక్ట్‌గా స్పందించి పూర్తి క్లారిటీ ఇచ్చింది. ప్రస్తుతం వీరిద్దరి మధ్య ఎలాంటి రిలేషన్ లేదని, కేవలం స్నేహం మాత్రమేనని మరోసారి స్పష్టమైంది.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,